

## మా ప్రచురణలు




వెల రూ. 16/-



వెల రూ. 15/-



వెల రూ. 17/-





వెల రూ. 18/-

రాబోయే పుస్తకాలు

1. బైబుల్ దేవుని వాక్యమా?
2. దివ్య ఖుర్‌ఆన్ అద్భుతాల్లో కెల్లా అద్భుతం.
3. భార్యభర్తల సంబంధాలు
4. సుఖమయ జీవితానికి 100 సలహాలు
5. నమాజ్ విధానం




వెల రూ. 40/-



వెల రూ. 15/-



వెల రూ. 25/-




వెల రూ. 5/-




వెల రూ. 20/-



**AL-FAROOQ PUBLICATIONS**

20/373, Mastan vali Street, KADAPA-516 001.

Ph : 08562 - 245161

e-mail : ciwscuddapah@yahoo.com


# హిందూ ధర్మ గ్రంథాలలో ముహమ్మద్ (సఅసం)




## అల్-ఫరూఖ్ పబ్లికేషన్స్
## కడప

# హిందూ ధర్మ గ్రంధాలలో

# ముహమ్మద్ (సఅసం)

రచయిత:

ముహమ్మద్ సర్వర్ ఫారూఖీ నద్వి

(ఆచార్య హిందూ విశ్వవిద్యాలయం బనారస్)

అనువాదం

కె.యం. అబ్దుస్సుబ్‌హాన్

సామాజిక అధ్యయన వేదిక, నెల్లూరు

DIVYA QURAN
HYDERABAD
EDUCATION FOUNDATION

ప్రకాశకులు

అల్ ఫారూఖీ పబ్లికేషన్స్

20/373, మస్తాన్ వలీ స్ట్రీట్, కడప - 516 001.

**HINDU DHARMA GRANDHALLO MUHAMMAD (SAS) (Telugu)**

*Author* : MOHAMMAD SARWAR FAROOQ NADVI

*Translator* : SK.MOHAMMAD ABDUSUBHAN

*All Rights Reserved with Publishers*

*First Edition* : April 2008

*Copies* : 3000

**Price : 20=00**

*DTP &*

*Title Design* : Al-Baseer Graphics,
Hyderabad.

*Printed at* : Om Sai Graphics
Narayanaguda, Hyderabad.

*Published by* : Al FAROOQ PUBLICATIONS
20/373, MASTAN VALI STREET
KADAPA- 516 001. A.P, India.
Phone :08562 - 245161,
Cell: 9441403883



# మా మాట

**"లికుల్లి ఖౌమిన్ హాద్"** ( ప్రతి సమాజానికీ ఒక మార్గదర్శకుడు నియమించబడ్డాడు) (13:7). దివ్య ఖుర్ఆన్‌లోని ఈ శుభవార్త ద్వారా మనకు అర్థమయ్యేదేమిటంటే ప్రతి యుగంలోనూ, ప్రతి సమాజంలోనూ అల్లాహ్ తరఫున ప్రవక్తలు, సందేశహరులు ప్రపంచ నలుమూలలా పంపబడ్డారు. అలాంటప్పుడు వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన సువిశాల భారతదేశంలో ఒక్క ప్రవక్త కూడా రాకపోవటం అసంభవం! భారతదేశంలో సైతం దైవప్రవక్తలు, దైవసందేశహరులు తప్పకుండా వచ్చి ఉంటారు. అయితే ఇక్కడ గమనించవలసిన విషయం ఒకటుంది. అదేమిటంటే ప్రపంచ చరిత్రలో ఇస్రాయీల్ జాతివారిని సన్మార్గంలో నడిపించటం కోసం అల్లాహ్ మరియం కుమారుడైన ఈసా (యేసు) ప్రవక్తను పంపాడు. కాని ఆయన తదనంతరం ప్రజలు ఆయన్ని దేవుని కుమారుడన్నారు. తర్వాత ఇంకాస్త ముందుకుపోయి 'యేసుక్రీస్తు సాక్షాత్తు దేవుడు' అనేశారు. బహుశా అలాగే భారతదేశంలో అవతరించిన ప్రవక్తలను కూడా ఆయాకాలాల ప్రజలు దైవ అవతారాలుగా, సాక్షాత్తు దైవస్వరూపులుగా భావించి ఉంటారు. అందుకనే హిందువులు పూజిస్తున్న వారిలో ఫలానా ఆయన దైవప్రవక్త అని ఖచ్చితంగా చెప్పటానికి వీల్లేకుండా పోయింది.

భారతజాతికి చెందిన ప్రాచీన గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, గీత మొదలగు గ్రంథాలను భారతీయ సమాజం దైవిక గ్రంథాలుగా స్వీకరిస్తుంది. ఆ గ్రంథాల పట్ల ప్రగాఢమైన భక్తిప్రపత్తులను చాటుకుంటుంది. మరి ఆ గ్రంథాలలోనే దేవుని ఏకత్వం (తౌహీద్) గురించి, పరలోకం (ఆఖిరత్) గురించి, ఇంకా అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గురించి, ఎంతో స్పష్టమైన, విపులమైన ప్రస్తావనలు ఉన్నాయి. కనుక హిందూ పండితులు, ముస్లిం విద్వాంసులు

అందరూ కలిసి ఒండొకరి ధార్మిక గ్రంథాలను లోతుగా అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది.

ఇంతటి ముఖ్య ధార్మిక అంశానికి సంబంధించి అల్ ఫారూఖ్ పబ్లికేషన్స్, కడప వారి తరపు నుంచి " హిందూ ధర్మ గ్రంథాలలో ముహమ్మద్ (స) " అనే పేరుతో ఈ చిన్న పుస్తకం వెలువడుతున్నందుకు మాకెంతో ఆనందంగా ఉంది. హైందవ సోదరులు ఈ పుస్తకాన్ని హితోపదేశ స్వీకరణాసక్తితో పఠించి తమ విలువైన అభిప్రాయాలు మాకు తెలియజేస్తారనీ, అలాగే ఈ పుస్తకంలో ఏమైనా తప్పులు దొర్లిఉంటే లేక ఇందులోని అంశాలకు సంబంధించి తమకు అభ్యంతరాలేవయినా ఉంటే వెంటనే మాకు తెలియజేయగలరని ఆశిస్తున్నాము.

మొత్తానికి ఇస్లాం ధర్మ సత్యతను, ఔచిత్యాన్ని తెలుగు ప్రజలకు మరింత సుబోధకం చేయటానికి ఆచార్య ముహమ్మద్ సర్వర్ ఫారూఖి నద్వి (హిందు విశ్వవిద్యాలయం బనారస్) గారి ఉర్దూ పుస్తకాన్ని ఎన్నుకోవటం జరిగింది. అందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. అలాగే పునఃపరిశీలన నిమిత్తం వైదిక పురోహితులు శ్రీ పాతూరి రాధాకృష్ణమూర్తి (రాజమండ్రి ) వారికి ఈ పుస్తకాన్ని అందజేయడం జరిగింది. ఆయనగారు ఇందులోని కొన్ని విషయాలతో ఏకీభవిస్తూనే మరికొన్ని అంశాలపై సూచలనిచ్చారు. ఏమైనప్పటికీ మా ఈ చిరుపుస్తకాన్ని పునఃపరిశీలించి ఇచ్చినందుకు శ్రీ పాతూరి రాధాకృష్ణమూర్తి గారికి మేము హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. అలాగే ఈ పుస్తకం ఉర్దూ రచన దగ్గర్నుంచి అది తెలుగులో తుదిరూపం దిద్దుకునే వరకు – ఈ సత్కార్యంలో పాలుపంచుకున్న వారందరికీ ఇహపరలోకాల్లో అల్లాహ్ కరుణానుగ్రహాలు ప్రాప్తించాలని మనసారా కోరుకుంటున్నాం.....

**– ప్రకాశకులు**



# ముందుమాట

**అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. వస్సలాతు వస్సలాము అలా సయ్యిదిల్ ముర్సలీన్ – వఖాత మిన్నబియ్యీన్ – ముహమ్మద్ వ అలా లహుస్సహ్ బహు అజ్‌మయీన్.**

భారతావనిలో వందలాది సంవత్సరాలుగా ముస్లింలు నివసిస్తున్నారు. వారికి ఈ దేశంలో పాలకుల గౌరవం కూడా ప్రసాదించబడింది. సోదర భారతీయులతో హృదయపూర్వక స్నేహసంబంధాలు పెనవేసుకుని వున్నాయి. హిందూ సోదరులకు ఇస్లామీయ సందేశాన్ని అందించే అద్భుతమైన అవకాశాలు ఉన్నప్పటికీ కేవలం కొద్దిమంది మాత్రమే ఈ కర్తవ్య విధిని నిర్వర్తించారు. ఇస్లామీయ తాత్విక దృక్పథం ముస్లింలలోనే లేనికారణంగా ఇతరులకు ఇస్లామీయ సందేశాన్ని వారు ఇవ్వలేకపోయారు. మౌలానా హజ్రత్ సులేమాన్ నద్వి (రహ్) గారు ఈ రంగంలో విశేష కృషి చేశారు. దైవభక్తులు అనేకులు తమ వాక్కు ద్వారా, ఆచరణ ద్వారా ఇస్లామీయ తాత్వికతకు పునాది అయిన "ఏకేశ్వరోపాసన"ను ఈ దేశ ప్రజలకు తమ తమ పరిధిలో అందిస్తూ వచ్చారు. అయితే... ఇప్పటి అత్యవసరం ఏమిటంటే... సందేశ ప్రదాన కార్యకర్తల బృందం ఒకటి ఏర్పడాలి. నిరంతరం ఈ కార్యక్రమానికే తమ జీవితాలను అంకితం చేయాలి. స్థానిక ప్రజల భాషలో దైవసందేశాన్ని అందించగలగాలి. కొద్దిమందే అయినప్పటికీ ఈ కార్యక్షేత్రం వైపు దృష్టిసారిస్తున్నవారు, రచనలు చేస్తున్నవారు తమ తమ కృషిని కొనసాగిస్తున్నారు. వారిలో మిత్రులు మౌలానా సర్వర్ నద్వి ఒకరు కావడం సంతోషకర విషయం.

ఆయన 'దారుల్ ఉలూమ్ నద్వ' నుండి విద్యార్జన చేసినారు. అనంతరం సందేశ ప్రచార కార్యంలో నిమగ్నులయ్యారు. వారు వ్రాసిన అనేక వ్యాసాలు, పుస్తకాలు ప్రచురించబడ్డాయి. నేటి సందేశ ప్రదాన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని మిత్రులు "హిందూ ధర్మ గ్రంథాలలో ప్రవక్త

ముహమ్మద్ (స) ప్రస్తావన మరియు విగ్రహారాధనను ఖండించిన వేద గ్రంథాలు" అన్న చిరు గ్రంథం రచించారు. ఇందులో వేదాలలోని వాస్తవాలను రుజువులతో సహా ప్రపంచం ముందు ఉంచారు. సోదర దేశ ప్రజలకు ఈ గ్రంథం వారివారి ప్రాంతీయ భాషలలో అందాలని నేను కాంక్షిస్తున్నాను. తద్వారా సోదరులు విగ్రహారాధన నుండి విముక్తులై స్వచ్ఛమైన 'ఏకేశ్వరోపాసన' వైపుకు మరలగలరు. అంతిమ ఋషి, ప్రవక్త ముహమ్మద్(స) గురించి తెలుసుకోగలరు. తద్వారా ముక్తిని పొందే శ్రేయస్కర మార్గాన్ని గ్రహించగలరు.

నా ప్రియమిత్రుడైన ఈ గ్రంథకర్తను అల్లాహ్ కరుణించుగాక. దైవసందేశాన్ని ఇతరులకు చేరవేసే ఈ కృషిని అల్లాహ్ అంగీకరించుగాక. ఈ గ్రంథం రాష్ట్ర తెలుగు ప్రజలకు ఋజుమార్గం చూపే మాధ్యమం కావాలని అల్లాహ్‌ను వేడుకొంటున్నాను.

మీ...
అబ్దుల్లా హసనీ నద్వీ
ఖాతూన్ మంజిల్,
లక్నో.



# రచయిత మాట

మానవుడు సృష్టిలో భాగం. అతని జీవితానికి ఒక లక్ష్యం వుంది. మనిషి తన జీవిత లక్ష్యంపట్ల స్పష్టత కలిగివుండడానికీ, దానిని ఆచరించడానికి తనకూ, తనతోటి సృష్టిరాసులకూ మధ్య గల భౌతిక సంబంధం ఏమిటి? అన్న జ్ఞానం కలిగివుండటం తప్పనిసరి. ఈ సంబంధం గురించిన వాస్తవిక జ్ఞానం లేకుండా మనిషి తన జీవిత లక్ష్యం గురించి కాని, బహు దైవారాధన, దైవ తిరస్కారాలలోని నీచత్వం, ద్రోహాల గురించి కాని అర్థం చేసుకోవడం సాధ్యం కాదు.

సృష్టికర్త అయిన అల్లాహ్ మానవునికి అనంతమైన, వైవిధ్యభరితమైన వరాలను ప్రసాదించాడు. ఇందులో ప్రతీ వరం దానికది ప్రత్యేకమైనది. అత్యంత విలువైనదీను. దైవప్రసాదిత వరాలలో అత్యంత విలువైన వాస్తవిక జ్ఞానం. ఈ జ్ఞాన కాంతి ద్వారానే మనిషి విచ్ఛిన్నకర, నేరపూరిత విషయాల నుండి అతివాద, మితవాద జీవిత మార్గాలను విడనాడి ప్రతి స్థితిలోనూ నిర్మాణం – అభివృద్ధి గల చక్కటి రుజుమార్గాన్ని పొందగలడు. దీనికి భిన్నంగా మనిషి అనేక భౌతికపరమైన ఫలాలు కలిగివుండి ఈ వాస్తవిక జ్ఞానం లేక సత్యజ్ఞానం అతనికి లేకపోతే జీవితమంతా అశాంతి, అలజడి, శంక, భయాందోళనలు అతనిని వెంటాడూతూనే ఉంటాయి. కనుక ప్రతి మనిషి ఈ 'సత్యజ్ఞాన' సముపార్జనకోసం కృషిచేయడం మనిషికి శ్వాస (ఊపిరి) ఎంత అవసరమో అంతటి అవసరమై ఉంది.

కాని మనిషి వాంఛలకు, స్వీయ మానసిక ధోరణికి గురై వాటికి బానిసగా మారి తన మనసును అదుపుచేయలేక మనసు అదుపులోకి తాను వెళ్ళిపోతున్నాడు. ఫలితంగా దైవానికి సంబంధించిన జ్ఞానమే 'అసలు జ్ఞానం' అన్న పరమసత్యాన్ని మరచిపోయాడు. ఈ దైవసంబంధిత జ్ఞానం ప్రవక్తలు, సందేశహరుల ద్వారా మాత్రమే ప్రాప్తమౌతుంది. మనిషి తన ప్రవక్తను, సందేశహరుడినే గుర్తించలేకపోతే వారి బోధనల ద్వారా ప్రాప్తమయ్యే జ్ఞానాన్ని పొందనేలేడు. మన మాతృదేశమైన భారతావనిలో సైతం సోదర

భారతీయులకు ఇదే పరిస్థితి ఎదురై వుంది. చివరి దైవ వాక్యమైన దివ్య ఖుర్ఆన్ వెలుగులో పరిశీలిస్తే ప్రతి దేశంలోనూ, ప్రతి జాతిలోనూ, దైవ ప్రవక్తలు, సందేశహరులు పుట్టినట్లు రూఢీ అవుతోంది. అంటే మనదేశంలో కూడా వారు పుట్టారు. దైవాజ్ఞలను, ఆదేశక బోధనలను ఇక్కడి ప్రజలకూ అందించారు.

దైవగ్రంథం ఖుర్ఆన్ భారతదేశపు పేరును, ఇక్కడి తెగలను ప్రత్యేకంగా పేర్కొనకపోయినా 'ప్రతీ ప్రాంతం, జాతి, తెగలవద్దకు హెచ్చరించేవారు, శుభవార్తను అందించేవారు (ప్రవక్తలు) వచ్చారని తేటతెల్లం చేస్తుంది. మన దేశప్రజలకు సైతం ఒక కాలంలో దైవబోధనలు, దైవ జ్ఞానం అందివుండాలనేది కాదనలేని సత్యం. దైవగ్రంథంలో ప్రస్తావించబడిన ప్రవక్తల జాతుల స్థితిని పరిశీలిస్తే తెలిసే విషయమేమంటే – ఒక జాతి ప్రజలు ప్రారంభంలో ఎవరూ సహవర్తులుకాని కేవలం ఏకైక సృష్టికర్తను మాత్రమే ఆరాధించేవారు. క్రమేపీ వారిలో 'చెడు' చోటుచేసుకోవడంవల్ల 'శుద్ధ ఏకదైవారాధన' నుండి వైదొలుగుతూ పోయారు. ప్రథమంగా ఆత్మలను ఆరాధించడం, తదుపరి ఆ ఆత్మల విగ్రహాలను తయారుచేసి వాటిని పూజించారు. తదుపరి సృష్టిని పూజించే వారుగా తయారయ్యారు. ఈవిధంగా సృష్టికర్త పూజకులు కాస్త సృష్టి పూజకులుగా మారి అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టాడు తున్నప్పుడల్లా అల్లాహ్ తన కారుణ్యం ద్వారా సత్యజ్ఞాన బోధతో తన ప్రవక్తను ఆ జాతిలో, వారి మార్గదర్శకత్వం కోసం పుట్టించేవాడు. తరాల మధ్య అంతరాలవల్లను, మానవ స్వభావంలో అల్లాహ్ ప్రసాదించిన 'నిర్ణయాధికార స్వేచ్ఛ' కారణంగానూ దైవప్రవక్తల బోధనల ద్వారా పునీతమైన మొదటితరం అంతరించిన తర్వాత, తరువాతి తరంవారు తమ ఆలోచనల్లో, నడవడికల్లో, సాంస్కృతిక జీవనంలో మార్పులు – చేర్పులు చేసుకున్నారు. ఇదే స్థితి మన భారతదేశంలోనూ సంభవించింది.

మానవజాతి ప్రారంభంలో ఆదిమానవులైన ప్రవక్త ఆదమ్ (అలై) ఏ జీవితవిధానమైతే అందించారో అది ఇస్లామే. ఆయన ఏ ప్రాథమిక విషయాలను బోధించారో నేడు కూడా అవే ఇస్లాం యొక్క ప్రాథమిక విషయాలై ఉన్నాయి. (1) సృష్టికర్తను (దైవాన్ని) విశ్వసించడం, ఆయనను ఒక్కడే అని గుర్తించడం. (2) దివ్య ఆవిష్కృతి (వహి) ద్వారా సందేశపరంపరను విశ్వసించడం.



(3) తీర్పుదినాన్ని అనగా ప్రాపంచిక జీవితంలో మనం ఆచరించిన సమస్త కర్మలకు బహుమతి లేక శిక్ష ప్రసాదించబడే దినాన్ని (ప్రళయదినాన్ని) విశ్వసించడం.

కొన్ని మార్పులతో ఈవిధమైన విశ్వాసాన్నే మనదేశంలోని హిందూ సోదరులలోనూ మనం గమనిస్తాం. పురాతన గ్రంథాలు దైవం ఉనికిని (సమస్త సృష్టిని సృష్టించిన ప్రచండ శక్తి ఒకటి ఉంది) ఆమోదించడంతోపాటు ఆ శక్తి 'ఒక్కడే' అన్న విశ్వాసం కూడా కలిగి వున్నాయి. అంతేగాక విగ్రహారాధనను ఈ గ్రంథాలు తీవ్రంగా వ్యతిరేకించి వున్నాయి. అయితే హిందూ మతస్థుల విశ్వాసంలో 'ఏకదైవోపాసన' ప్రధానమైన, దృఢమైన ఏకైక విశ్వాసంగా లేదు. ఈ కారణంగానే ఒకే సృష్టికర్త ఉన్నాడు అన్న విశ్వాసంతోపాటు దైవత్వంలో ఇతరులకూ భాగస్వామ్యం ఉంది అన్న బహుదైవ భావన కూడా వారిలో విశ్వాసంగా నిలిచివుంది. సందేశ హరులు, ప్రవక్తలు సందేశ పరంపరల విషయంలో అసలు తత్వం పూర్తిగా మారిపోయి 'అవతారవాద' దృక్పథం చోటు చేసుకుంది. ఫలితంగా దేవునిఏకత్వం, సందేశ పరంపరల నిజ జ్ఞానం నుండి విశ్వాసపరంగా సుదూరంగా చాలామంది హిందూ సోదరులు జరిగిపోయారు. తీర్పు దినపు విశ్వాసం రూపాంతరం చెంది 'పునరపి జననం – పునరపి మరణం' (పునర్జన్మ) గా మారి వాస్తవ తీర్పుదినపు జ్ఞానానికి పూర్తి భిన్నమైన విశ్వాసం చోటుచేసుకుంది. ఫలితంగా ప్రళయదినపు వాస్తవ పరిస్థితి నుండి తాత్వికంగా దూరమైపోయారు.

అనేక ప్రక్షిప్తాలకు, మార్పులకు లోనైనప్పటికీ వేదగ్రంథాలను పరిశీలిస్తే ఇప్పటికీ దిగ్భ్రాంతి కలిగించే విషయాలు (Subjects) మనల్ని ఆశ్చర్య చకితులను చేస్తాయి. ఉదాహరణకు చిట్టచివరి దైవప్రవక్త ముహమ్మద్ (స) గారి ప్రస్తావన, వారి రాకడకు సంబంధించిన భవిష్యవాణులు, సాక్ష్యాలు సుమారు 31 సార్లు ప్రస్తావించబడి వుంది. ప్రవక్త (స) గారి పేరు, వారి తల్లిదండ్రుల పేర్లు, వారి జన్మస్థలం, వారి సత్‌శీల ప్రస్తావనతోపాటు వారు చేసిన ధర్మయుద్ధాల గురించి కూడా చెప్పబడింది. ఉదాహరణకు

(1) "ఉన్నతుడైన ముహమ్మద్ (స) (నరాశంసః) శక్తి సామర్థ్యాల వృద్ధికోసం మరియు సుపరిపాలనను అందించే (మహదీ) పషాన్ యొక్క ఔన్నత్యాన్ని మేము కొనియాడుతున్నాం. కరుణామయుడైన ఓ దేవా!

(అల్లాహ్) సమస్త ఈతిబాధల నుండి మాకు విముక్తి ప్రసాదించు. కష్టభూయిష్టమైన మార్గం నుండి మా జీవన రథాన్ని నడిపింప చేయుము." (ఋగ్వేదం - 1 :18 :9)

(2) "ప్రియాతి ప్రియమైన ఓ నరాశంసః! (ముహమ్మద్) మధుర వాక్కు గలవాడు, దైవంపేరిట మాత్రమే బలిదానాలను చెల్లించేవాడు అయిన నిన్ను మార్గదర్శిగా చేసుకుంటున్నాను". (ఋగ్వేదం - 1 :13 :3)

(3) "జ్ఞాన సంపన్నుడైన అహమత్ (అహమద్) మహోన్నత వ్యక్తిత్వం కలవాడు. అజ్ఞానపు అంధకారాన్ని పారద్రోలే సూర్యతేజస్సు లాంటి వాడు. ఈ జ్ఞానజ్యోతిని అర్థంచేసుకోవడం ద్వారానే మరణాన్ని గెలవగలం. ముక్తికి మరో మార్గమే లేదు". (యజుర్వేదం - 31:18)

(4) "నరాశంసః (ముహమ్మద్) మనుషులకు పాపాల నుంచి విముక్తి కల్పిస్తాడు". (ఋగ్వేదం- 1:106:4)

(5) "నరాశంసః (ముహమ్మద్)ప్రశంసనీయుడు మరియు అందరికి ప్రియమైనవాడు". (ఋగ్వేదం - 1:13:3)

(6) "ప్రజలారా! వినండి! ముహమ్మద్ (నరాశంసః) ప్రజల మధ్యన ప్రభవింప చేయపడతాడు. ఈ మహావీరుణ్ణి అరవైవేల తొంభై మంది శత్రువుల మధ్య నుండి మన రక్షణలోకి తీసుకుందాం. ఈ వ్యక్తి వాహనం ఒంటె అయివుంటుంది. ఈయన ఔన్నత్యం ముందు ఆకాశం తలవంచుతుంది. ఈ మహోన్నత రుషి (జ్ఞాని) కు వంద దీనార్లు (బంగారు నాణేలు- అను) పది కంఠహారాలు, మూడువందల అశ్వాలు మరియు పదివేల గోవులు నొసంగబడతాయి".

(అథర్వణవేదం - 20-127-2, 3)

పై మంత్రాల గురించి ప్రముఖ పండితులైన శ్రీ వేదప్రకాష్ ఉపాధ్యాయగారు తన గ్రంథం 'నరాషంశ్ ఔర్ అంతిమ్ రుషి' లో అనేక చోట్లపలు అధ్యాయాల్లో స్పష్టమైన వివరణల ద్వారా ఈక్రింది విషయాలు రుజువుపరిచారు. వంద దీనార్లు అనగా ప్రవక్త ముహమ్మద్ (స=సల్లల్లాహు అలైహి వ సల్లం) గారిని నిరంతరం కనిపెట్టుకుని వుండిన 'అనుంగు అనుచరులు'(అస్హాబె సుఫా). పది కంఠహారాలు అనగా మహాప్రవక్త (స)గారి



అత్యంత సమీప సహచరులు (ప్రపంచంలోనే స్వర్గవాస ధృవీకరణ పొందిన వారు). మూడువందల అశ్వాల అర్థం బదర్ ధర్మయుద్ధరంగంలో ధర్మంపక్షాన నిలిచి పోరాడిన మహాప్రవక్త సహచరులు, పదివేల గోవులకు అర్థం మక్కా నగర విజయసమరంలో మహాప్రవక్త (స) గారితో బయలుదేరిన ప్రవక్త సహచరులు. ఈ విషయాలను శ్రీ వేదప్రకాష్ ఉపాధ్యాయగారు " హిస్టరి ఆఫ్ అరబ్స్" అనే పుస్తకం(అధ్యాయము: 8, పేజి: 114) నుండి తీసుకున్న ప్రవక్త ముహమ్మద్(స) గారి చరిత్రను ఆధారంగా చేసుకుని సోదాహరణంగా వివరించారు.

మహాప్రవక్త ముహమ్మద్ (స)గారిని 'నరాశంసః' అని 'అథర్వణ వేదసంహిత' 20వ కాండం, 127వ సూక్తం, 14వ మంత్రం సంబోధించింది. ముహమ్మద్ (స) గారిని వివరిస్తూ ఇందులో అనేక మంత్రాలు ఉన్నాయి. మహాప్రవక్త (స) గారి పేరుతోనే ప్రారంభమయ్యే మంత్రాలు 8 వున్నాయి. ఉదాహరణకు 1) ఋగ్వేదం - ప్రథమ మండలం - 13వ సూక్తం - 3వ మంత్రం, 2) 18వ సూక్తం - 9వ మంత్రం, 3) 106వ సూక్తం యొక్క 4వ మంత్రంలో ముహమ్మద్ (స) గారి ప్రస్తావనలు స్పష్టంగా ఉన్నాయి. 4) ఋగ్వేదం - 2వ మండలం - 3వ సూక్తం యొక్క 2వ మంత్రం, 5) 7వ మండలం యొక్క - 2వ సూక్తం - 2వ మంత్రం, 6) 10 వ మండలం- 64వ సూక్తం - 3వ మంత్రం, 7)10వ మండలం -182వ సూక్తంలోని 2వ మంత్రం, వగైరాలలో మహాప్రవక్త (స) గారి ప్రస్తావన ఉంది. 8) సామవేద సంహిత యొక్క 29వ అధ్యాయం - 27వ మంత్రం ముహమ్మద్ (స) గారి గురించిన భవిష్యవాణిని సాక్ష్యంగా పలుకుతుంది. మరో హిందూ ధర్మగ్రంథం 'శతపథ బ్రాహ్మణం' యొక్క ప్రథమ కాండంలో కూడా ఈ విషయంగా స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి.

క్లుప్తంగా మహాప్రవక్త (స) గారిని 'నరాశంసః' అన్న పేరుతో నాలుగు వేదాలలోనూ సుమారు 31 సార్లు ప్రస్తావించడం జరిగింది. ఈ ప్రస్తావనలో ఉన్న గుణ విశేషణాలు, చారిత్రక ప్రదేశాలు కేవలం ముహమ్మద్ (స) గారికి చెందిన ప్రత్యేక అంశాలుగానే మనకు అర్థమౌతాయి. మరెవరికీ అతకని గుణ విశేషణాలుగా మనకు అర్థమౌతాయి. పురాణాల్లో సైతం మహాప్రవక్త (స) గారి పేరును 'కల్కి అవతారం' గా పేర్కొనడం జరిగింది.

ఈ చిన్న పుస్తకంలో 'కల్కి' అవతార సంబంధంగా శాస్త్రీయ, హేతుబద్ధంగా చర్చించడం జరిగింది. ఆ తర్వాత విగ్రహారాధన సంబంధంగా దైవగ్రంథం ఖుర్ఆన్ వెలుగులోనూ మరియు వేద గ్రంథాల సాక్ష్యపు వెలుగులో చర్చ చేయడం జరిగింది.

పాఠక లోకానికి స్పష్టం చేయదలచుకున్న విషయం ఏమిటంటే – ప్రస్తుతం సమస్త మానవులకు ఖుర్ఆన్ తప్ప మరో ఆకాశ గ్రంథం దాని అసలు రూపంలో భువిపై లేదు. కేవలం ధర్మప్రచారం, దానికి అవసరమైన వివేకాలను అనుసరించి "మేము ఏ విషయాలనైతే ఇస్లాం పునాదులపై చెపుతున్నామో ఆ విషయాలను మీ గ్రంథాలు కూడా ప్రస్తావిస్తున్నాయి చూడండి"అని నిరూపించడం ద్వారా సందేశ ప్రచార కార్యక్రమాన్ని సులభతరం చేయగలం. తదుపరి దైవగ్రంథం ఖుర్ఆన్, హదీసు వెలుగుద్వారా అల్లాహ్ ధర్మం వైపుకు సోదర దేశ ప్రజలను ఆహ్వానించడం సులభమౌతుంది. సత్యాన్వేషణ చేసేవారికి ఈ చిరు పుస్తకం ఉపయోగపడగలదు. పవిత్రుడు, అమిత దయాళువు అయిన అల్లాహ్ ఈ చిరు ప్రయత్నాన్ని అంగీకరించి మానవ సమాజానికి మార్గదర్శకత్వం వహించే సాధనంగా చేయుగాక! ఆమీన్!

మీ...
**ముహమ్మద్ సర్వర్ ఫారూఖీ నద్వి,** ఫతహ్‌పూర్,
11, జమాది వుస్సాని – 1420 హిజ్రి,
10, డిసెంబర్ – 2000



# అనువాదకుని మాట

సకల స్తోత్రాలు అల్లాహ్‌కే. తెలుగు రచనలు చేయడం నాకు అలవాటే అయినప్పటికీ హిందీ, ఆంగ్లం, ఉర్దూ భాషల్లోని కరపత్రాలను, చిన్నచిన్న వ్యాసాలను అప్పుడప్పుడు మాత్రమే తెలుగులో అనువదించేవాడిని. చిన్నచిన్న పుస్తకాలను ఉర్దూ నుండి తెలుగులో అనువదించిన అనుభవం ఉంది తప్ప నేను చేయితిరిగిన అనువాదకుడిని కాను.

మిత్రులు ఇస్హాఖ్ గారు ఆగష్టులో కలిసి 'హజ్రత్ ముహమ్మద్ (స) కా జిక్ర్ ఔర్ మూర్తిపూజకి ముమానిఅత్ వేదోఁకి దునియా మె' అన్న ఓ ఉర్దూ పుస్తకాన్ని చేతికి అందించి 'అనువాదం చేయండి' అన్నారు. అల్ ఫారూఖ్ పబ్లికేషన్స్‌వారి గత ప్రచురణలు చూచివున్నాను కనుక దైవంపై భారంవేసి వెంటనే ఒప్పుకున్నాను. ఉర్దూ భాషలో వాక్య నిర్మాణానికి, తెలుగు భాషలో వాక్య నిర్మాణానికి చాలా వైవిధ్యం వుంటుంది. ఉర్దూ నుండి తెలుగులో అనువదించేటప్పుడు ఈ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ విషయంలో నేను ఏమేరకు కృతకృత్యుడనైనానో పాఠకులే నిర్ణయించాలి.

మరో విషయం, నేను ఖురాన్, వేదశ్లోకాల అనువాదం, వాటితాలూకు రెఫరెన్స్ నెంబర్లను యథాతథంగా ఉంచాను.

అమిత కరుణామయిడైన అల్లాహ్ ఈ గ్రంథ రచయితను, తెలుగులో ప్రచురించ పూనుకున్న అల్ ఫారూఖ్ పబ్లికేషన్స్ వారిని, కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ వారిని, వారితోపాటుగా నన్ను కరుణించుగాక! వారి సేవలతో పాటు నా కృషిని కూడా అంగీకరించుగాక. తీర్పుదినాన సాఫల్యం పొందే మార్గం అగుగాక! ఆమీన్!

మీ...
**కె.యం. అబ్దుస్సుబ్‌హాన్**
సామాజిక అధ్యయన వేదిక, నెల్లూరు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో...

# దైవగ్రంథం ఖుర్ఆన్ వెలుగులో ప్రవక్తల ప్రభవం

దైవం వైపునుండి మానవుల మార్గదర్శకత్వం కోసం పంపబడిన ప్రవక్తల, సందేశహరులందరినీ వారిపై అవతరించిన గ్రంథాలన్నింటిని అంగీకరించే ఏకైక దైవగ్రంథం ఖుర్ఆన్. ప్రవక్త ముహమ్మద్ (స) గారిని ఆమోదించడం ముస్లింలకు ఎంతటి విధి అయివుందో, సమస్త దైవగ్రంథాలను, సందేశహరులను అంగీకరించడం, వారిని సంపూర్ణంగా విశ్వసించడం అంతే విధి అయివుంది. ఈ విషయానికి సంబంధించి అల్లాహ్ ఆదేశం ఇలా ఉంది.

**"ప్రవక్త తనపై తన ప్రభువు నుండి అవతరించిన దానిని విశ్వసించాడు. ఈ ప్రవక్తను విశ్వసించేవారు కూడా దానిని హృదయపూర్వకంగా విశ్వసించారు. వారంతా అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను విశ్వసిస్తారు. వారు ఇలా అంటారు. 'మేము అల్లాహ్ పంపిన ప్రవక్తలలోని ఏ ఒక్కరినీ భేదభావముతో చూడము"**

*(దివ్య ఖుర్ఆన్ -2-285)*

## ప్రతి జాతిలోనూ సందేశహరులు, ప్రవక్తలు వచ్చారు:

దైవం వైపు నుండి ప్రభవింప చేయబడిన సందేశహరులు కేవలం ఒక జాతి, ఒక ప్రాంతానికి మాత్రమే ప్రత్యేకం కారనీ, వారు ప్రతి జాతిలోనూ, ప్రతి ప్రాంతంలోనూ ప్రభవింపచేయబడ్డారని ఖుర్ఆన్ సాక్ష్యం పలుకుతోంది.

**"నీవు కేవలం హెచ్చరించేవాడివి మాత్రమే. ప్రతి జాతికొరకు ఒక మార్గదర్శకుడు ఉన్నాడు".** *(దివ్య ఖుర్ఆన్ -అర్రాద్-7)*



## ప్రతి ప్రాంతంలోనూ ప్రవక్తలు వచ్చారు:

దైవగ్రంథం ఖుర్ఆన్ ఇలా సెలవిచ్చింది:

**"హెచ్చరిక చేసేవాడెవ్వడూ రాని జాతి ఏదీ లేదు".**

*(దివ్యఖుర్ఆన్-ఫాతిర్-24)*

## ప్రతి ప్రవక్త తన ప్రాంతీయ భాషలోనే బోధించేవాడు:

ఖుర్ఆన్ స్పష్టంచేసే మరో విషయం ఏమంటే... దైవగ్రంథాలు కేవలం ఒకే భాషలో అవతరింపచేయబడలేదు. ఏ ప్రాంతంలోనైతే సందేశహరుడు ప్రభవింపచేయబడతాడో ఆ ప్రాంత ప్రజల భాషలోనే గ్రంథం అవతరించేది. ఉదాహరణకు భారతదేశంలో ప్రజల భాష పాళి, తెలుగు లేక సంస్కృతం ఏదైనా కావచ్చు. ఇక్కడ ప్రభవించిన ప్రవక్త ఈ భాషలలోనే తన సందేశాన్ని ఇచ్చివుంటాడు. ఖుర్ఆన్ ఇలా విశదీకరిస్తుంది.

**"మేము సందేశాన్ని అందజేసే నిమిత్తం ప్రవక్తను పంపినప్పుడల్లా అతడు తన జాతి ప్రజలు మాట్లాడే భాషలోనే మా సందేశాన్ని అందజేశాడు. వారికి అతడు విషయాన్ని చక్కగా అర్థమయ్యేటట్లు చెప్పడానికి".** *(దివ్య ఖుర్ఆన్ - ఇబ్రాహీం-4)*

పై దైవ వాక్యం ద్వారా మన దేశంలో కూడా దైవసందేశహరులు వచ్చివుంటారని స్పష్టమవు తుంది. వారు ప్రజలకు తప్పనిసరిగా దైవసందేశాన్ని అందించి వుంటారు. అయితే ఆ సందేశం ప్రస్తుతం అనేక ప్రక్షిప్తాలకు లోనై దానియొక్క అసలు రూపాన్ని కోల్పోయింది. దైవసందేశ హరుని సమక్షంలో ఏ జాతి అయితే పరిశుద్ధ ఏకేశ్వరోపాసక జాతిగా ఉండిందో ఆ ప్రవక్త మరణానంతరం క్రమేపి మానవుల అజాగ్రత్త, అహంభావాల ఫలితంగా నిజధర్మం నుండి తొలగి ఆ జాతి ఏకేశ్వరోపాసన నుండి ఆత్మ ఉపాసనకు తరువాత విగ్రహారాధనకు ఆపైన సృష్టి ఆరాధనల పతనంవైపుకు ప్రయాణించింది. ఈ కారణంగా తన అసలు నిజధర్మాన్ని ఆ జాతి పోగొట్టుకుంది. మన మాతృదేశమైన భారతావనిలో సైతం ఇలాగే జరిగింది.

## హిందూ మతధర్మం యొక్క సంక్షిప్త పరిశీలన:

హిందూ ధర్మాన్ని పరిశీలిస్తే ప్రారంభంలో ఈ ధర్మం అత్యంత సరళమైన ఒకే ఒక్క సృష్టికర్తను మాత్రమే ఆరాధించే ధర్మంగా ఉండేదని తెలుస్తుంది. తదుపరి అనేక తాత్విక ధోరణులు, వేదాంత మీమాంస చర్చలు, ఆత్మపరమాత్మల నిరర్థక వాదనలు ఈ సరళమైన ధర్మంలో చోటుచేసుకున్నాయి. ఈ జ్ఞానులు, తాత్వికులు, పండితమన్యులు తమ ఆలోచనల పైత్యాన్ని ఈ ధర్మంలో చొప్పించి దైవానికి భాగస్వాములు ఉండటం ధర్మబద్ధ విషయంగానూ, అత్యంత సాధారణ విషయంగానూ మార్చివేశారు.

## హిందూ మతధర్మంలో దైవభావన:

పై కారణాల ఫలితంగా హిందూ ధర్మంలో దైవానికి సంబంధించి వైరుధ్యాలమయమైన భావనలు చోటుచేసుకున్నాయి. కొన్నిచోట్ల దైవం 'నిర్గుణుడు' కాగా మరో చోట 'సగుణుడు' అవుతాడు. పరమాత్మ, ఆత్మల చర్చల్లో ఒకచోట 'పరమాత్మ' ఉన్నతస్థానం అలంకరించగా... మరోచోట 'ఆత్మ'కు కూడా అదే స్థానం నొసగబడింది. భావాలలోని ఈ వైరుధ్యమే ఆచరణలోనూ కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. మాంసాహారం పాపమని కొన్నిచోట్ల చెప్పి మరికొన్నిచోట్ల మాంసాహారం ధర్మబద్ధమని (ఋగ్వేదం -8:43:11) తెలుపబడింది. కర్మసిద్ధాంతం ఒకవైపున ప్రాచుర్యంలో ఉండగా... మరోవైపు అద్వైతమూ మనుగడలో ఉంది.

## హిందూ మతధర్మ, ఆది (పునాది) గ్రంథాలు:

హిందూ ధర్మానికి నాలుగు వేదాలు పునాదులుగా ఉన్నాయి. ఈ గ్రంథాల జ్ఞానం ఈశ్వర ప్రసాదిత దివ్య జ్ఞానంగానూ, ఆచరణకు మార్గదర్శకత్వంగానూ భావించబడుతుంది. హిందువులలోని ప్రతి వర్ణం, వర్గం, కులం, ప్రతి సంస్థ తమను వేద ధర్మంతో తప్పనిసరి సంబంధం ఉన్నట్టు చెప్పుకుంటాయి. మానవచరిత్రలో ఉన్నత స్థాయి గ్రంథాలుగా, శ్లోకాలుగా, మంత్రాలుగా వేద వాఙ్మయాన్ని హిందువులు భావిస్తారు. ఈ వాంఙ్మయం ఎవరి ద్వారా అవతరించిందీ? అన్న విషయాన్ని హిందూ



పండితులు చెప్పలేరు. కాని, వేల సంవత్సరాలుగా ఈ వేదాలను కంఠోపాఠం చేస్తూ వస్తున్నారు. కేవలం రెండువందల సంవత్సరాల క్రితమే కంఠోపాఠమై వున్న వేద వాఙ్మయానికి గ్రంథరూపం ఇవ్వబడింది. అల్-బెరూని, మాక్స్ ముల్లర్, ఎ.డబ్ల్యు. బాయర్‌ల కృషిని ఈ విషయంగా శ్లాఘించక తప్పదు. వీరు కష్టపడి సంస్కృతం నేర్చుకోవడమే కాక ఈ గ్రంథాలకు గ్రంథ రూపం ఇవ్వడానికి విశేష కృషి చేశారు. హిందూ మత ఇతర గ్రంథాలైన 'ఉపనిషత్తులు', 'పురాణాలు', 'బ్రాహ్మణాలు' వగైరాలు వేదాలకు వ్యాఖ్యానాలుగా ఉన్నాయి. వీటిని హిందువులు దైవప్రసాదిత గ్రంథాలుగా అంగీకరించరు. వేదాలలో మొత్తంగా ఎన్ని మంత్రాలున్నాయి? అన్న విషయంలో పండితుల, మేధావుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వేదాలు మొత్తంగా (1) ఋగ్వేదం, (2) యజుర్వేదం, (3) సామవేదం, (4) అథర్వణ వేదంగా వున్నాయి.

## (1) ఋగ్వేదం:

ఋగ్వేదం నాలుగు వేదాలలో ఆదిగ్రంథంగా బహుళ ప్రాచుర్యం కలిగివుంది. ఋగ్వేద విభాజనం రెండు రకాలుగా ఉంది. (1) మండలం (అన్‌వాక్) - సూక్తం - మంత్రం. (2) అధ్యాయం (అష్టకం) - సూక్తం -మంత్రం. మొదటి విభజన ప్రకారం ఋగ్వేదంలో పది భాగాలుంటాయి. ఇందులోని ప్రతి భాగాన్ని 'మండలం' అని పిలుస్తారు. ప్రతి మండలంలో పొందుపరచబడి వున్న మంత్రాల సమూహాన్ని 'సూక్తం' అని, సూక్తంలోని ప్రతి వాక్యానికి 'మంత్రం' అని పిలుస్తారు. ఈ విభజనలో వున్న విబేధాల కారణంగా మంత్రాల సంఖ్యలో భిన్నాభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. కొందరు మంత్రాలసంఖ్య పదివేల ఐదువందల యాభైరెండు (10,552) అని భావించగా, మరికొందరు పదివేల ఐదువందల యనభైతొమ్మిది (10,589) గా గుణిస్తారు. ఋగ్వేదం యొక్క రెండవ భాగంలో ఎనిమిది అష్టకములుగా, అరవైనాలుగు అధ్యాయాలు మరియు వెయ్యిన్ని ఇరవై ఎనిమిది (1028) సూక్తులు ఉన్నాయి.

## (2) యజుర్వేదం:

ఇందులోని అధిక భాగం గద్యరూపంలో ఉంది. పరిమాణం రీత్యా ఇది ఋగ్వేదంలో మూడింట రెండు భాగాలుగా ఉంది. ఇది రెండవస్థాయి వేదగ్రంథంగా భావించబడుతుంది. విషయపరంగా ఋగ్వేదాన్ని పోలివుండి మంత్రోచ్చారణ రాగయుక్తంగా ఉంటుంది. (మంత్రాల సంఖ్య 1976)

## (3) సామవేదం:

ఇందులో జ్ఞానం, దైవ విధేయతకు సంబంధించిన విషయాలు చర్చనీయాంశాలై ఉన్నాయి. బలి, యజ్ఞ నిర్వహణా సమయాల్లో ఈ మంత్రాల ద్వారా దేవతలను రాగయుక్తంగా ఆవాహనం చేయడం జరుగుతుంది. ఇందులో ఒకవెయ్యి ఎనిమిది వందల డెబ్బై ఐదు (1875) మంత్రాలు ఉన్నాయి. ఇందులోని డెబ్బై ఐదు మంత్రాలు మినహా... మిగిలినవన్నీ కూడా ఋగ్వేదంలోని మంత్రాలు కావడం విశేషం.

## (4) అథర్వణ వేదం:

ఈ గ్రంథం అన్ని వేదాలకు వివరణ లాంటిది. ఇందులో 5987 మంత్రాలు ఉన్నాయి. ఇందులోని మంత్రాలు సంభాషణా రూపంలో ఉంటాయి. ఈ వేదంలో ప్రధానంగా మంత్రతంత్రాలు, ప్రార్థనలు, భూతప్రేత సంబంధ మంత్రాలు, రాజకీయ, సామాజిక నిబంధనలు, వివాహ పద్ధతులు, మరణసంబంధ విధి విధానాలు వివరించబడివున్నాయి. ఈ వేదంలోని నూట ఇరవై ఏడవ (127) సూక్తంలోని వివరణలు ప్రవక్త ముహమ్మద్ (స) గారి ఆగమనం పట్ల భవిష్యవాణిగా రుజువు అవుతాయి.



# వేద వాఙ్మయంలో ప్రవక్త ముహమ్మద్ (స) ప్రస్తావన

ఇతర ఆకాశ గ్రంథాలలో ప్రవక్త ముహమ్మద్ (స) ప్రస్తావన ఉన్నట్లుగానే రుషులచే ఉచ్ఛరించబడిన వేదమంత్రాలలో సైతం అనేకచోట్ల ముహమ్మద్ (స) పేరు 'నరాశంసః', 'ముహమ్మద్', 'అహమద్', 'సందేశహరుడు (రసూల్) గా ప్రస్తావించబడింది. వారి తల్లిదండ్రుల పేర్లు, వారి గుణ సౌశీల్యాలతో సహా సంస్కృత భాషలో ప్రస్తావించబడి వున్నాయి.

## నరాశంసః(ముహమ్మద్(స)) జన్మస్థలం:

ముహమ్మద్ (స) రాకకు సంబంధించి వివరిస్తూ అథర్వణవేదం వారి జన్మస్థలాన్ని "ఉష్ట్రాయస్య ప్రవాహణో" అనగా: **'ఇతని వాహనం ఒంటె అయివుంటుంది'** అని వివరించింది. ఈ వివరణ ద్వారా తెలిసేదేమంటే రాబోయే ప్రవక్త (ఋషి) జన్మస్థానంలో ఒంటె ప్రధాన వాహనంగా ఉంటుంది. ఒంటె వాహనంగా ఉండే ప్రాంతం ఎడారి ప్రాంతమై ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. కాగా ముహమ్మద్ (స) అరేబియా ఎడారి ప్రాంతంలో జన్మించారన్నది తిరుగులేని చారిత్రక సత్యం.

## ముహమ్మద్ (స) జన్మ కాలం:

చివరి దైవప్రవక్త రాకడను భవిష్యవాణిగా పురాణాలు సైతం వివరిస్తూ ఉన్నాయి. ఇందులో ఆయన జన్మించిన కాలాన్ని వివరిస్తూ ఖడ్గం ప్రధాన ఆయుధంగా ఉంటుందని, యుద్ధరంగంలో ప్రధాన వాహనంగా అశ్వం వాడబడుతుందని వారి జన్మకాలాన్ని పదచిత్రాల్లో చిత్రీకరించడం జరిగింది.

మహాప్రవక్త (స) జన్మ ప్రాంతం 'సంభల్' గా వివరించబడింది. పండిత్ వేద్ ప్రకాష్‌గారి వ్యాఖ్యాన వివరణల ప్రకారం 'సంభల్' అంటే 'శాంతి గృహం' అని అర్థం. ప్రవక్త (స) జన్మించిన మక్కా నగరం 'శాంతినగరం'గా అందులోని 'కాబా' గృహం శాంతి గృహంగా పిలువబడేది.

## నరాశంసః పేరుతో ముహమ్మద్ (స) ప్రస్తావన:

(ముహమ్మద్ = ప్రశంసనీయుడు)

సుమారు 31 సార్లు ముహమ్మద్ (స) పేరు 'నరాశంసః'గా వేదాలలో పేర్కొనబడింది.

**'నరాశంస మిహప్రియ మస్మిన్‌యజ్ఞ' (ఋగ్వేదం -1-13-3)**

అనగా : 'ప్రజలారా వినండి! 'నరాశంస' బహుదా ప్రశంసింప బడతాడు. అందరికి ప్రియపాత్రుడవుతాడు'

నరాశంస గురించి వేదాలలో వివరిస్తూ 'ఇతను ఎప్పుడు వచ్చినా ఇతని మాట వినాలి, ఇతని ఆదేశపాలన చేయాలి, అందులోనే సాఫల్యముంది' అని చెప్పబడింది. 'నరాశంస' అనగా... ప్రజలచేత 'ప్రశంసింపబడేవాడు' అని అర్థం. ఈ పదాన్నే అరబ్బీ భాషలో అనువదిస్తే 'ముహమ్మద్' లేక 'అహమద్' అవుతుంది. మానవచరిత్రను నిజాయితీతో పరిశీలిస్తే ముహమ్మద్ (స)కు మాత్రమే ఈ మాట వర్తిస్తుంది. ఈ ప్రపంచంలో ప్రతిరోజూ మహాప్రవక్త (స)ను ప్రశంసించకుండా, వారి ప్రస్తావన రాకుండా ఉండటం జరగనే జరగదు. అది ప్రార్థన (సలాత్) పిలుపు అయిన 'అజాన్' కావచ్చు, నమాజ్ సందర్భంగా చేసే 'దువా' (తషహ్హుద్) లో కావచ్చు. ఈ విషయంగా 'ఆఖమ్' గారి 'అంతిమ్ సందేష్‌తా కహా? కబ్ ? ఔర్ కౌన్?' అన్న గ్రంథంలో సవివరంగా వివరించబడింది.

## అహమద్ - ముహమ్మద్:

ముహమ్మద్ (స)ను ముహమ్మద్, అహమద్ అన్న పేర్లతో



భారతీయ గ్రంథాలు పేర్కొని వున్నాయి. ఉదాహరణకు:

**"అహమద్ధి పితుష్పరి మేధామృతస్య జగ్రభ అహం సూర్య ఇవాజని"**

(ఋగ్వేదం- 8:6:10, సామవేదం - ప్రతిసర్గ - 4వ అధ్యాయం - మంత్ర-1500)

అనగా : "మేఘములు లేని ఆకాశంలో సూర్యుడు ప్రకాశించునట్లు అహమద్ యొక్క యశస్సు ప్రకాశింపబడుతుంది".

**"వేదాహమేత్ పురుష మహాన్‌త మాదిత్త యవర్ణ తమసః - ప్రస్తావయనామ"** *(యజుర్వేదం - 31:18)*

అనగా : "వేద అహమద్ అనబడే ఈ వ్యక్తి మహోన్నతుడు, సూర్యునిలా ప్రకాశించి చీకటిని పారద్రోలేవాడు. ఆయనను తెలుసుకోవడం ద్వారానే ముక్తి పొందగలం. ఇది తప్ప ముక్తికి మరో మార్గమే లేదు".

మరోచోట ముహమ్మద్ పేరుతో ఇలా చెప్పబడింది.

**"అజ్ఞానహేతు కృత మొహమదానన్ధకార్ నాశం విధాయం హిత దోయతే వివేక"** *(శ్రీమద్ భగవత్ పురాణం - 72 :2)*

అనగా 'ముహమ్మద్ ద్వారా చీకటి పారద్రోలబడుతుంది జ్ఞానజ్యోతి, వివేకం ఉన్నతశిఖరాలకు ఎదగబడుతుంది'.

## అల్లాహ్ - ముహమ్మద్ - రసూల్ పదాలు:

ఒక ముస్లిమేతర పండితులు శ్రీ డాక్టర్ యం.ఏ. శ్రీవాత్సవ తమ గ్రంథం 'వేదిక్ సాహిత్య ఏక్ వివేచన్'లో నూట ఒకటవ (101) వాక్యంలోని అనువాదం ఇలా ఉంది.

(1) **అస్మల్లాం ఇల్లే మిత్రా వరుణ దిష్యాని హత్త ఇల్లల్లే. వరుణోరాజా పునుదృదః హయామిత్రో ఇల్లాం ఇల్లల్లే ఇల్లా వరుణోం. మిత్రస్ తేజస్ కామ"**

(2) **"హోతార భిందో - హోతార మింద్ర మహా సురింద్రాః! అల్లా జ్యేష్టం పరమ్ బ్రాహ్మణ అల్లామ్"**

(3) "అలో్ల రసూల మహామద రకబరస్య అల్లో అల్లామః"
(అల్లోపనిషత్ - 1, 2, 3).

అనగా : 'ఈ ఒకే ఒక్కడైన దైవంపేరు అల్లాహ్. మైత్ర, వరుణ్ అనునవి అతని గుణ విశేషణాలు. నిజానికి అల్లాహ్ సమస్త లోకాలకు పోషకుడు. మిత్రులారా! ఈ అల్లాహ్‌నే పూజార్హునిగా విశ్వసించండి. ఈ వరుణుడు ఒక మిత్రునిలా సమస్త మానవులకు సహాయకుడు. ఆయన అదృశ్యుడు. అల్లాహ్ అందరికంటే మహోన్నతుడు. అందరికంటే ఉత్తమ సహాయకుడు. అందరికంటే సంపూర్ణుడు. అందరికంటే పరిశుద్ధుడు. ముహమ్మద్ (స) అల్లాహ్ సామీప్యం పొందిన సందేశహరుడు. అల్లాహ్ ఆది నుండి అంతం వరకు సమస్త సృష్టికి సృష్టికర్త. మంచి అన్న సమస్తం అల్లాహ్‌కే చెందుతుంది. అల్లాహ్‌యే సూర్యచంద్రాదులను ఉనికిలోకి తెచ్చాడు'. ఇంకా ఈ క్రింది మంత్రాలను కూడా గమనించండి.

(4) "అదల్లా బూకమేక్కమ్! అల్లా బూక నిరవాద కభూ"

(5) 'అలో యజ్ఞాన హృతహృత్యా అల్లా సూర్యచంద్ర సర్వనక్షత్రః'

(6) "అల్లో రుషీణం సర్వదిభ్యయం ఇంద్రాయా పూర్వ మహాయా పరమాంతరిక్షా"

(7) "అల్లః పృద్వియా అంతరిక్షిజ్ఞ విశ్వరూపం"

(8) "అల్లాన్ కబర్ ఇల్లాన్ కబర్ ఇల్లల్లేతి ఇల్లల్లా"

(9) "ఓం అల్లా ఇల్లల్లా అనాది స్వరూప అధర్వణ శాయాం మమాహూహి జనాన పశునసిద్వాన జలవరాన అదృష్ట కురుఫట్"

(10) "అసురసంహారిణీ హుంహీ అల్లో రసుల మహమద రకబస్య అల్లో అల్లామ్ ఇల్లల్లోతి ఇల్లల్లా" *(ఇతి అల్లోపనిషద్, 4- 10)*

పై మంత్రాల తాత్పర్యం

"అల్లాహ్ సమస్త సందేశహరులను పంపాడు. సూర్యచంద్ర నక్షత్రాదులను ఉనికిలోకి తెచ్చాడు. ఆకాశాన్ని సృజించాడు. అల్లాహ్‌యే సమస్త సృష్టికి



సృష్టికర్త. ఓ భక్తుడా! ఇలా అను అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు. అల్లాహ్ అనంతుడు, పోషకుడు, పరిపాలకుడు. ఆయనే సమస్త కష్టాలను, దుష్టత్వాలను దూరంచేయగల సర్వశక్తిపరుడు. ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క సందేశహరుడు. అల్లాహ్ ఒక్కడేనని, ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడని ప్రకటించు". పై శ్లోకాలలో అల్లాహ్, రసూల్, ముహమ్మద్, అల్లాహు అక్బర్ అన్న పదాలు స్పష్టంగా దర్శనమిస్తున్నాయి.

## ప్రవక్త (స) తల్లిదండ్రుల ప్రస్తావన:

"శంభలే విష్ణు పశాసోగ్రహే ప్రాదుర్భావామ్యః!
సుమత్యాం మార్తార విభో పత్నీయాన్నర్దశతః"
(కల్కి పురాణం - 2వ అధ్యాయం - మొదటి శ్లోకం)

అనగా : విను! 'శంభల్ (శాంతి గృహం -అనగా మక్కా నగరం) నగరంలో విష్ణుయశ్ (అబ్దుల్లా) గృహంలో అతని భార్య సుమతి (ఆమిన) గర్భం నుండి జన్మిస్తాడు".

మరోచోట తండ్రిపేరును ఇలా వివరించడం జరిగింది.

"శంభల గ్రామ ముఖ్యవ్యస్య బ్రాహ్మణస్య మహాత్మనః!
భవనే విష్ణుయశస్యా కల్కిః ప్రాదుర్భావిష్యతి!"
(భగవత్ పురాణం - 12:2:18)

అనగా : 'ఈ అవతారుని (సందేశహరుని) జన్మ సమయం వచ్చినపుడు అతడు 'శంభల' (శాంతిగృహం) పేరుగల స్థలంలో 'విష్ణుయశ్' (అబ్దుల్లా) పేరుగల ఒక దయార్ధ హృదయుడైన తెగ నాయకుని గృహంలో జన్మిస్తాడు.'

మరో శ్లోకం ముహమ్మద్ (స) జనని (తల్లి) గురించి ఇలా తెలుపుతుంది.

"సుమత్యాంధా విష్ణుయశసా గర్భమాధత్వవమ్"!
(కల్కిపురాణం -2వ అధ్యాయం -11వ శ్లోకం)

అనగా : 'విష్ణుయశ్' (అబ్దుల్లా) ద్వారా ఆయన భార్య సుమతి (ఆమిన) గర్భం నుండి జన్మిస్తాడు'. పై రెండు శ్లోకాలలోని సంస్కృత పదాలైన 'సుమతి', 'విష్ణుయశ్'ల అరబ్బీ అర్థం. 'ఆమిన', 'అబ్దుల్లా'లు కావడం

అందరినీ ఆశ్చర్యచకితులను చేస్తుంది. ఈవిధంగా ప్రవక్త (స) తల్లిదండ్రుల వివరాలను వేద, పురాణాలు తెలుపుతున్నాయి.

## ముహమ్మద్ (స) గుణ, సౌశీల్యాల భవిష్య ప్రస్తావన:

ప్రవక్త ముహమ్మద్(స) గారి ఉన్నత నైతిక విలువల ప్రస్తావన వేదగ్రంథాలలో ఈవిధంగా ఉంది.

**(1)** **"నరాశంస సమిహప్రియ మస్మిన్‌యజ్ఞ ఉపహ్వాయే"**
*(ఋగ్వేదం -1:13 :3)*

అనగా : 'నరాశంస (ముహమ్మద్) ప్రశంసింపబడతాడు. అతడు అందరికీ ప్రియతముడౌతాడు'.

**(2)** **"ఉష్ట్రాయస్య ప్రవాహణో.... "** *(అథర్వణవేదం -2 :127:2)*

అనగా : 'ముహమ్మద్ (నరాశంసః) తన వాహనంగా ఒంటెను ఉపయోగిస్తాడు".

**(3)** **"మధుజిహంవ హనిష్కృతమ్..."***(ఋగ్వేదసంహిత-3:13 :1)*

అనగా : 'ముహమ్మద్ (నరాశంసః) కు దైవసంబంధిత జ్ఞానజ్యోతి ప్రసాదించబడుతుంది.'

**(4)** **"నరాశంస ప్రతిధామాన్య జనతిస్త్రోదివః ప్రతిమహస్వార్చి...."**
*(ఋగ్వేదం -2 :3 :2)*

అనగా : 'ముహమ్మద్ (నరాశంసః) ఆకట్టుకునే ముఖవర్చస్సు కలిగిన జ్ఞానబోధకుడౌతాడు'.

**(5)** **"నరాశంస వాజిని వాజాయత్రిహ్..."***(ఋగ్వేదం -4 :106 :1).*

అనగా : 'ముహమ్మద్ (నరాశంసః) ప్రజలకు పాపకార్యాల నుండి విముక్తిని పొందే మార్గం చూపుతాడు'.

**(6)** **'యవం ఇషాయ మామహే...'***(అథర్వణవేదం -3 :127:20)*

అనగా : 'ముహమ్మద్ (నరాశంసః) కున్న అనేక పేర్లలో ముహమ్మద్ ఒక నామమై ఉండును'.



**(7)** **"పై శ్లోకంలోనే** *(ఆథర్వణవేదం 3 :127 :20)*

మరోచోట "ముహమ్మద్ (నరాశంసః) కు వందమంది అమిత విధేయులైన సహచరులు నొసంగబడతారు". అని చెప్పబడింది.

**(8)** **"దశ సజః .... "** *(అధర్వణవేదం -3:127:20)*

అనే శ్లోకంలో 'ముహమ్మద్ (నరాశంస)కు పది హారాలు ప్రసాదించబడతాయి' అని వివరించబడింది.

**(9)** **"దశగోనామ్.."**(పై శ్లోకంలోనిదే)లో 'ముహమ్మద్(నరాశంసః) పదివేల గోవులు కలిగివుంటాడు' అని 'సింబాలిక్‌గా చెప్పబడింది.

**(10)** **"నరాశంస మిహ ప్రియమస్మిన్ యజ్ఞ - ఉపహ్వాయే మధు జిహ్వా హవిష్కృతమ్"** *(ఋగ్వేదం - 1 :13 :3)*

అనగా : 'ముహమ్మద్ (నరాశంస) అందరిలో ప్రశంసింపబడతాడు.

**(11)** **"విచరన్నా శునా క్షోణాయం హయేనా ప్రతి మధుతిః"**
*(భగవత్ పురాణం -12 :12 :10)*

అనగా : 'సమాజంలో (ఆయన) విప్లవాన్ని తీసుకుని వస్తాడు, సమస్త చెడును తుదముట్టిస్తాడు'.

**(12)** **"అథతేషాం భవిష్యంతి మనాంసి విషాదానివై - వాసుదేవా సరాగాతి పుణ్యగంధానిం స్పృశామ్"!** *(భగవత్ పురాణం,12 :2:21)*

అనగా : 'ఆయన శరీరం నుండి సువాసన వెలువుడుతూ వుంటుంది. కల్కియొక్క ఈ శరీర సువాసన ప్రజలకు సోకగానే వారి హృదయాలనుండి సకల కల్మషాలు తొలగించబడతాయి.'

**(13)** **"కల్కిపురాణం - రెండవ అధ్యాయం**

ఏడవ శ్లోకంలో 'ఈ అంతిమ రుషికి దైవదూతల ద్వారా సహాయం అందుతుంది' అని చెప్పబడింది.

**(14)** **మరోచోట చివరి ప్రవక్త (అంతిమ ఋషి)ను 'జగద్గురు' 'గా మానవాళికి మార్గదర్శకునిగా చేసి పంపబడతాడు'** అని వివరించడం జరిగింది.

ప్రవక్త ముహమ్మద్ (స) గారి జీవిత చరిత్రను అధ్యయనం చేసినవారికి ఆయన (స) గారి ఉన్నతమైన నైతిక విలువలు, సౌశీల్యాలు అర్థమౌతాయి. దానితోపాటు పైన వివరించిన శ్లోకాలలోని ప్రత్యేకతలు కలిగిన వ్యక్తిత్వం కేవలం ముహమ్మద్ (స) గారికి సంబంధించినవేనని అంగీకరించి తీరుతారు. మరింత హేతుబద్ధ వివరణ కోసం హిందీలో ప్రచురించబడిన పరిశోధక గ్రంథం "అంతిమ్ సందేష్ తా కబ్? కహా? ఔర్ కౌన్?" అన్న గ్రంథాన్ని తప్పక అధ్యయనం చేయవలసిందే. రుజువులు, సాక్ష్యాలతో సహా ఈ గ్రంథం ప్రవక్త (స) యొక్క అంతిమ సందేశహరత్వాన్ని మరింతగా ధృవీకరిస్తుంది.

స్పష్టమైన ఆధారాలతో ప్రవక్త (స) గారి మార్గదర్శకత్వం గురించి వేదాలలో సూచి కొందరు గుర్తించినప్పటికీ ఇంకా చాలామంది హిందూ సోదరులు ఇప్పటికీ తమ నిజమార్గదర్శకుని కనుగొనలేకపోతున్నారు. దీనికి ఒక ప్రబల కారణం ఏమంటే... వేలాది సంవత్సరాలుగా సంస్కృతాన్ని నేర్చుకునే అవకాశం, వేదాలను అధ్యయనం చేసే అవకాశం సాధారణ ప్రజలకు, వారి మేధావులకు లేకుండా చేశారు. కేవలం బ్రాహ్మణులు మాత్రమే వేదాధ్యయనం చేసేవారు. విశాల జనాభా కలిగిన శూద్ర, వైశ్య, ఇతర దళిత ప్రజలు చదవడం కాదుకదా... కనీసం వేదాన్ని వినే భాగ్యానికి కూడా నోచుకోలేదు. (ఎవరైనా ధైర్యం చేసి వినడానికి ప్రయత్నిస్తే వారికి భయానకమైన, అమానవీయమైన శిక్షలు విధించబడేవి) మారిన సామాజిక పరిస్థితుల కారణంగా అనేకులు వేదాన్ని ఇప్పుడు అధ్యయనం చేస్తున్నారు. వారి అధ్యయనాల ద్వారా ఆశ్చర్యకరమైన అనేక విషయాలు మనముందుకు వస్తున్నాయి. ప్రస్తుతం స్వార్థపరులైన కొంతమంది హిందూ పండితమన్యులు పైన పేర్కొన్న శ్లోకాలను దాచిపెట్టడానికి తీవ్రమైన వృథా ప్రయత్నాలు చేస్తున్నారు.



# హిందూ ధర్మ గ్రంథాలలో 'దైవభావన'

వేదాలను హిందువులు తమ ఆది గ్రంథాలుగా భావిస్తారు. ధర్మానికి ఈ గ్రంథాలను పునాదులుగా భావిస్తారు. ఈ పునాది గ్రంథాలలోనే విగ్రహారాధన తీవ్రంగా ఖండించబడింది. వేదాల తర్వాతి స్థానం ఉపనిషత్తులది. సుమారు 108 ఉపనిషత్తులు ఉన్నాయి. ఈ సంఖ్యపట్ల పండితుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ వేద పండితుల మధ్య పది ఉపనిషత్తులలో ఏకాభిప్రాయం ఉన్నది. 'ఈశోపనిషత్తు, కేనోపనిషత్తు, ఐతరీయోపనిషత్తు, తైత్తరీయోపనిషత్తు, కఠోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, మాండుక్యోపనిషత్తు, ముండకోపనిషత్తు, చాందోగ్యోపనిషత్తు, బృహదారణ్యకోపనిషత్తు వగైరాలున్నాయి. ఈ ఉపనిషత్తులన్నీ కూడా విగ్రహారాధనను ఖండిస్తున్నాయి. శుభ్రమైన, సరళమైన ఏకేశ్వరోపాసనను ప్రతిపాదిస్తున్నాయి. అనేకమంది ఋషులు విగ్రహారాధనను ఖండిస్తూ తమతమ వాదనలను వినిపించివున్నారు. <u>కొన్ని పురాణాలలో మాత్రమే</u> మనకు విగ్రహారాధన దర్శనమిస్తుంది. నిజానికి విగ్రహారాధనను ప్రచారం చేసినది పౌరాణిక గ్రంథాలే. వేదజ్ఞానానికి ప్రజలు దూరం చేయబడి వున్న కాలంలో ఈ విగ్రహారాధన ప్రజల మనస్సుల్లో చోటుచేసుకుని పవిత్రమైన ఆధ్యాత్మికతను కలుషితం చేసివేసింది. ఈ విషయంగా స్వామి వివేకానంద వివరణ ఇలా ఉంది. "కొందరు ఋషులు విగ్రహాలను పూజించే ఆచారాన్ని ప్రారంభించారు. అదృశ్యుడైన సృష్టికర్తను ఈ విగ్రహాల ద్వారా దృశ్యుడుగా ప్రతిష్ఠించుకునేవారు".

*(వివేకానంద సాహిత్య - భాగం 7 అరైత ఆశ్రమ్ - పథోరాగడ్ - రెండవ ముద్రణ - 1973).*

## ఋగ్వేదంలో దైవభావన:

ఋగ్వేదం విగ్రహారాధనను ఖండిస్తూ చెప్పిన శ్లోకాల అర్థాలు క్రింద ఇవ్వబడ్డాయి గమనించండి.

(1) "వినగలిగేవాడే దేవుడు" (వినలేనిది విలువలేనిది - దానివద్ద మొరపెట్టుకోరాదు - అను) (ఋగ్వేదం - 2:5-1)

(2) "ఆయన ఒక్కడే. ఆయనకే విధేయత పాటించాలి". (ఆయనే పూజార్హుడు) (ఋగ్వేదం - 2:46:16)

(3) "ఆయనను తప్ప మరెవ్వరినీ ఆరాధించరాదు"(ఋగ్వేదం, 7:1:1)

(4) "సత్యం ఒక్కటే. పండితులు దానిని వేరువేరుగా వివరించారు." (ఋగ్వేదం -1:164:46)

(5) "ఆయన (దైవం) సమస్త జీవ, నిర్జీవ పదార్థాలకంటే సర్వోత్కృష్టుడైన ఒకేఒక్క అధికారి. మానవ - జంతు ప్రపంచాలకు ఆయనే పోషకుడు. ఆయనను తప్ప మరెవ్వరినీ కీర్తించము. ఆయన వద్ద తప్ప మరెవరివద్దా అర్థించము" (ఋగ్వేదం - 10:121:3)

(6) "భూమ్యాకాశాలలో అధికారం, విధివిధానపరమైన స్థిరత్వం ఆయన వల్లనే కలుగుచున్నాయి. ఆయనవల్లనే వెలుగు విరాజిల్లుతుంది. రోదసీలోకం ఆయనవల్లనే కలిగింది. వాతావరణ మార్పులు ఆయన అభీష్టం మేరకే కలుగుతున్నాయి. (కనుక) ఆయనను తప్ప మరెవ్వరిని కీర్తించకూడదు ఆయనవద్ద తప్ప మరెవరివద్ద అర్థించకూడదు". (ఋగ్వేదం -10:121:15)

(7) "పరమేశ్వరుడే (అరబ్బీ అర్థం అల్లాహ్ యే) 'ఆది' అయివున్నాడు. సమస్త సృష్టికి ఆయనే యజమాని. భూమ్యాకాశాలకు ప్రభువు ఆయనే. (మీరు) ఆయనను కాదని మరెవరిని ఆరాధిస్తున్నారు?". (ఋగ్వేదం -10:121:11)



(8) "రాత్రింబవళ్ల నియమాన్ని విధించినవాడు ఆయనే. (చూపువున్న వాటికేకాదు) దృష్టిరహిత సమస్త పదార్థాలకు ఆయనే ప్రభువు. మహోన్నతుడైన ఈ సృష్టికర్తయే సూర్యచంద్రాదులను తమతమ విధినిర్వహణకై ఉనికిలోకి తెచ్చాడు. కార్యాకారణ సంబంధంగా భూమ్యాకాశాల నిర్మాణం చేశాడు. వాతావరణాన్ని ఉనికిలోకి తెచ్చాడు. జ్ఞానజ్యోతిని అందించాడు". (ఋగ్వేదం,10:190:2-3)

(9) "ఇంద్ర, మిత్ర, వరుణ, అగ్ని, గురు, యమ, వాయు, నామాలన్నీ ఒకే ప్రచండ శక్తియొక్క (అల్లాహ్‌యొక్క) విభిన్న నామాలు మాత్రమే. (వేరు, వేరు దేవుళ్ళు కారు) (ఋగ్వేదం -10:114:5)

(10) "అల్లాహ్‌యే (పరమేశ్వరుడే) శారీరక ఆత్మీయ శక్తిప్రధాత ఆయనను సమస్త దేవతలు (దేవదూతలు - ఫరిష్తే - అను) నిరంతరం స్తుతిస్తూ ఉంటారు. ఆ సృష్టికర్త యొక్క అనుగ్రహమే నిత్యజీవితాన్ని (స్వర్గవాసాన్ని) ఇవ్వగలదు. మృత్యువును పరిసమాప్తం చేయగలదు. ఆ ప్రభువును వదిలి మీరు ఏ ప్రభువు యొక్క విధేయతను పాటిస్తున్నారు"? (ఋగ్వేదం -10:121:2)

(11) "సృష్టి ప్రారంభంలో సృష్టికర్త ఇచ్ఛ ప్రకారమే సమస్తాన్ని ఉనికిలోకి తెచ్చాడు". (ఋగ్వేదం - 10:129:4-5)

(12) "స్వయంభువు అయిన సృష్టికర్త ఎవరి అధీనమూ కాదు. తత్ వ్యతిరేకంగా సర్వమూ ఆయన అధీనాలే". (ఋగ్వేదం,2:110:10)

(13) " నీవే విష్ణువు (పోషకుడు - అను) నీవే పరమేష్టివి (నిత్యుడు) బ్రహ్మవు (సృష్టికర్త) ఓ ప్రభూ! సత్యసంధుల అభీష్టాలను నెరవేర్చే ఇంద్రునివీనీవే! నీవు మాత్రమే ఆరాధనకు, విధేయతకు అర్హుడివి. (ఋగ్వేదం -3:1:2)

(14) "భూమ్యాకాశాల ప్రభువు ఆయనే. అన్యదేవతలనెందుకు ఆరాధించాలి"? (ఋగ్వేదం - 10:121:1)

(15) "ఈ సమస్త విశ్వానికి సామ్రాట్టు ఆయన ఒక్కడే".
(ఋగ్వేదం -4 :36 :6)

(16) "పండితులు ఒక్కడే అయిన సృష్టికర్తను విభిన్న నామాలతో పిలుస్తారు. అగ్ని, యమ, మిత్ర అంటారు. ఆయననే ఇంద్రుడు, అని కూడా పిలుస్తారు. ఆయన సమస్తమూ తెలిసిన జ్ఞాని మరియు సర్వోన్నతుడు". (ఋగ్వేదం -1:164:46)

(17) "సమస్త మానవకోటికీ ఆరాధ్యుడైన పరమేశ్వరుడు ఒక్కడే. ఆయనను విభిన్న సుందర నామాలతో స్తుతించండి. ఆయనే శాంతిప్రదాత. సర్వశక్తిసంపన్నుడు. సత్యమూ ఆయనే. సమస్త సృష్టితాలు ఆయన అధీనంలోనే ఉన్నాయి"(ఋగ్వేదం,6 :22 :1)

(18) "సృష్టి ప్రారంభానికి ముందు పాప పుణ్యాలు లేవు. ఆకాశమూ లేదు. అందులోనిది ఏదీ లేదు. ఇవన్నీ ఎక్కడ ఉండినాయి? ఎవరి అధీనంలో ఉండినాయి? ఆ సమయంలో గ్రహాలు, గ్రహణాలు ఉండినవా? లేక సమస్తమూ జలమయమా? అప్పుడు జీవమూ లేదు. మృత్యువూ లేదు. రాత్రింబవళ్ల ఉనికియే లేదు. ఆ సమయాన కేవలం తనలో తాను శ్వాసించే వాయుమండలంలా ఆయన ఒక్కడే ఉండినాడు. ఆయన తప్ప ఏదియు లేదు".
(ఋగ్వేదం - 10 :1 :29)

(19) "(ఓ ప్రభూ!) నీలాంటివాడు మరెవ్వరూ లేరు. ఆకాశమందుగాని, భూమినందు గాని ఇప్పటివరకూ ఎవరూ లేరు. మరెప్పటికీ కాబోరు". (ఋగ్వేదం -7:32 :23)

(20) "సమస్త సృష్టిని సృష్టించినవానికే సకల స్తోత్రాలు".
(ఋగ్వేదం -5 :81:1)

(21) "ఈశ్వరుడు ఒక్కడే. ఆయనే మన సహాయకుడు".
(ఋగ్వేదం -1:100 :1)

(22) "పరమాత్మకు ఆహారపానీయాల (నైవేద్యాల) అక్కర లేనేలేదు.



తత్వ్యతిరేకంగా అందరికీ పోషణ సామగ్రి కూర్చువాడు ఆయనే". (ఋగ్వేదం -1:164 :2)

(23) "ఈ విశ్వాన్ని సృష్టించిన సృష్టికర్త తూర్పు - పడమరల యందు, సమస్త సృష్టియందు పరివేష్టితుడై ఉన్నాడు".
(ఋగ్వేదం - 10 :36 :140)

(24) "(ఓ ప్రభూ!) నీవు మాకు అత్యంత సమీపంగా ఉన్నావు. సర్వదా మనలను కాపాడుతూ ఉన్నావు".
(ఋగ్వేదం - 5 :24 :1)

(25) "ఏ ప్రకృతి శక్తీ ఆయన స్థానాన్ని అందుకోలేదు. విశాలమైన ఆకాశంగాని, అందునుండి వర్షించే జలము గాని, వాయు మండలంగాని, మరేశక్తీ గాని ఈ సృష్టిపై ఆధిపత్యం వహించ జాలదు". (ఋగ్వేదం - 1:52 :14)

(26) "ఆయన సముద్రాల విధి విదానం, దాని భవిష్యత్తు ఎరిగినవాడు". (ఋగ్వేదం 1:25 :7)

(27) "సమస్త జీవపదార్థంపై ఆధిపత్యం కలిగిన ప్రభువు రాత్రింపగళ్ల విధి విధానాన్ని స్థిరపరిచాడు". (ఋగ్వేదం -10 :30 :2)

(28) "ఓ పరమేశ్వరా! నీవే పుణ్యాత్ములకు, వారి పుణ్యఫల ప్రదాతవు. పుణ్యఫల ప్రదానాన్ని హక్కుగా కలిగినవాడవు".
(ఋగ్వేదం -1:1:6)

(29) "సమస్త సృష్టిలో ఈశ్వరునికి తెలియనిది ఏదీ లేనేలేదు".
(ఋగ్వేదం -10 :187:1)

(30) "ప్రభువు అయిన ఆయనే రాత్రింపగళ్లను సృజించాడు".
(ఋగ్వేదం -10:19:2)

(31) "సూర్యచంద్రాదులను, ఇతర గ్రహనక్షత్రాలను ఆయనే సృష్టించాడు". (ఋగ్వేదం-10 :187 :4)

(32) " సూర్యచంద్రాదులను, తమతమ కక్షలలో పరిభ్రమింప చేయు

సృష్టికర్త, పరమేశ్వరుడినే వేడుకోండి. రిక్తహస్తాలను ఆయన ముందు చాచి వినయంగా ప్రార్థించండి".
(ఋగ్వేదం - 6 :16 :46)

(33) "సృష్టికర్తయొక్క చట్టాలలో మార్పులు ఉండవు".
(ఋగ్వేదం -1:24:10)

(34) " ఓ ప్రభూ! భూమ్యాకాశాలు నీ ఆగ్రహానికి వణికిపోతాయి. నీ ఆగ్రహం దుష్టులను తుదముట్టిస్తుంది. నీ భక్తులకు దయతో జ్ఞానజ్యోతిని నీవు ప్రసాదిస్తావు". (ఋగ్వేదం - 1:70 :11)

(35) "ఓ శక్తిమయా! సర్వశక్తిసంపన్నుడవైన స్వయంభూ! అజ్ఞానపు చీకటిలో తచ్చాడుతున్న మాపై దయచూపు". (మాకు రుజుమార్గం చూపు). (ఋగ్వేదం -7 :89 :3)

## యజుర్వేదంలో దైవ భావన:

యజుర్వేదం విగ్రహారాధనను ఖండిస్తూ ఈ క్రింది శ్లోకాలను భక్తులముందు వుంచుతుంది.

(1) "నలు దిక్కులలోనూ, మధ్యలోనూ, ఆకాశ-పాతాళాల నందును ఆయనకు సమానులెవరూ లేరు. ఆయనకు రూపం లేదు. ఆయన మహోన్నత ఘనత కలవాడు".
(యజుర్వేదం -32 :2 :2)

(2) "ఎవరైతే నిప్పు, మట్టి, నీరు లాంటి ప్రకృతిపరమైన పదార్థాలను (సంభూతి) ఆరాధిస్తారో వారు అజ్ఞానపు అంధకారంలో పడి వున్నారు. మరెవరైతే మానవనిర్మితమైన(అసంభూతి) వస్తువులను (అనగా కుర్చీ, పుస్తకం, పటం, విగ్రహం, సమాధి వగైరాలు) ఆరాధిస్తున్నారో... వారు అజ్ఞానపు గాఢాంధకారపు లోతుల్లో మునిగివున్నారు". (యజుర్వేదం -40 : 9)

(3) "ఆయనకు ప్రతిరూపం లేదు. ఆయన నామస్మరణే అసలైన పుణ్యకార్యం". (యజుర్వేదం - 32 :3)



(4) "ఆయనకు ఇంద్రియములకు గోచరించే శరీరమూ లేదు. ఆయన నామమే సర్వోన్నతమైనది". (యజుర్వేదం - 3 : 32)

(5) "అందరినీ పర్యవేక్షించేవాడు ఆయనే. ఆయన శరీర తత్వానికి అతీతుడు"(పవిత్రుడు). (యజుర్వేదం - 40 :8)

(6) " (ఓ ప్రభూ!) ఊర్ధ్వ, అధోలోకాలలో నీలాంటివారెవరూ లేరు. నీలాంటి వారెవరూ జన్మించనూ లేదు. జన్మించనూబోరు".
(యజుర్వేదం - 27:36)

(7) "సృష్టిలోని సమస్త ప్రదేశాలలో నీ జ్ఞాన జ్యోతి పరివేష్టితమై ఉంది". (యజుర్వేదం 5:35)

(8) "సృష్టిలోని సమస్త చైతన్యం, చలనం, సర్వాధికారియైన సృష్టికర్త యొక్క ఆజ్ఞకు బద్ధమై ఉన్నది". (యజుర్వేదం -40 :1)

(9) "సృష్టి నిర్వహణ సమస్తం (అల్లాహ్ యొక్క) పరమేశ్వరుని యొక్క ఆజ్ఞాబద్ధమై వున్నది". (యజుర్వేదం -40 :1)

(10) "పరమేశ్వరుడు ఆలోచన, చింతన అవసరం లేనివాడు. ఆయన సుదూరాలలోనూ ఉన్నాడు. అత్యంత సమీపంలోనూ ఉన్నాడు. ఆయన అధికారం సర్వ వ్యాపితమైనది. (యజుర్వేదం -40 :5)

## అధర్వణవేదంలో దైవభావన:

అధర్వణవేదం విగ్రహారాధనను వ్యతిరేకిస్తూ ఈ క్రిందివిధంగా శ్లోకాలను వినిపిస్తుంది.

(1) " ఆయన (సృష్టికర్త - దేవుడు) ఒక్కడే! మరొకడు లేడు... లేడు..." (అధర్వణవేదం - 12 :4 :13)

(2) "వృద్ధాప్యము గాని, మృత్యువుగాని ఆయనచెంతకు చేరనేలేవు".
(అధర్వణవేదం- 32 : 8 :10)

(3) " ఆయనకు మరణమున్నది అన్న ఊహయే నేరం. ఆయన జనన మరణాలకు అతీతుడు". (అధర్వణవేదం - 46 :4 :13)

(4) "ఓ ప్రభూ! మేము నీకు మాత్రమే విధేయులమై వుందుము గాక". (అథర్వణవేదం - 1 : 2 :2)

(5) "ఆయన ఒక్కడే ఆరాధనకు, పూజకు, సకల స్తోత్రాలకు అర్హుడు. సమస్త సృష్టి ఆయననే స్తుతిస్తుంది".(అథర్వణవేదం,1: 2 :2)

(6) "చంద్రగ్రహాదులన్నీ నిరంతరం ఆయననే స్తుతిస్తూ వుంటాయి". (అథర్వణవేదం-28 :4 :13)

(7) "ఆయన సూర్యుడిని ప్రజ్వలింపజేశాడు. చీకటి రాత్రిని సృజించాడు. ఆకాశ హర్మ్యాలను, వాయువుల సంచారాన్ని ఉనికిలోనికి తెచ్చాడు. భూమి, అగ్ని, జలవనరులను ఆయనే సృష్టించాడు. ఆయన స్వయంభువు. ఆయనకు జన్మనిచ్చిన వారెవరూ లేరు". (అథర్వణవేదం-12 :4 :13)

(8) "ఆయనే సమస్త వృక్ష సంపదను సృష్టించి దాని పోషణకు వర్షాన్ని ప్రసాదించాడు. మానవజాతిని అభివృద్ధి పరుస్తున్నదీ ఆయనే". (అథర్వణవేదం- 43 :4 :13)

(9) "దేవుడు ఒక్కడే! ఆయనే పూజార్హుడు. ఆయనే స్తోత్రానికి, స్తుతికి అర్హుడు". (అథర్వణవేదం- 9 : 2 :2)

(10) "దేవుడే సర్వోన్నతుడు. (ఈ శ్లోకానికి అరబ్బీ అనువాదం సాక్షాత్తూ 'అల్లాహు 'అక్బర్' అనియే) (అథర్వణవేదం- 2 :2 :1)

(11) "పరమేశ్వరుడు ఒక్కడే పూజకు, విధేయతకు అర్హుడు". (అథర్వణవేదం -2 :2 :1)

(12) "విభిన్న గుణ విశేషణాలు కలిగిన ప్రభువే యజమాని. ఆయనే స్తోత్ర పాఠానికి, పూజకు అర్హుడు. ఆయన స్థానం ఆయన జ్యోతిర్మండలంలోనే ఉన్నది. (అథర్వణవేదం -2 :2 :1)

(13) "పరమేశ్వరుడు ఒక్కడే. రెండవ, మూడవ, నాలుగవ పరమేశ్వరుడు లేడు. ఆయన ఐదవ, ఆరవ, ఏడవ వాడు అనీ చెప్పరాదు.



ఎనిమిదవ, తొమ్మిదవ, పదవ పరమేశ్వరుడూ లేడు. ఆయన ఒక్కడే! శ్వాసించే, శ్వాసించని సమస్త సృష్టి సముదాయాన్ని ఆయన పర్యవేక్షించగలడు. సమస్త శక్తీ ఆయన సొంతమే. ఆయన సర్వోన్నత శక్తిసంపన్నుడు. ఆయన అధీనంలోనే సమస్త విశ్వభ్రమణం వున్నది. ఆయన ఒక్కడే. ఆయనకు సరిసమానులు మరెవ్వరూ లేరు. విశ్వసనీయంగా ఆయన ఒక్కడే".

(అథర్వణవేదం - 13 :4 :16)

# దైవభావన ఉపనిషత్తులు, పురాణాలు, గీతోపదేశాలలో

ఉపనిషత్తులు, భగవద్గీత, పురాణాలు దైవభావనను క్రిందివిధంగా విశదీకరిస్తున్నాయి.

## భగవద్గీతలో దైవభావన:

(1) "ఆయన అత్యంత ప్రియమైనవాడు. ఆయన మన నుండి సుదూరంగానూ, అత్యంత సమీపంగానూ (ఏకకాలంలో) ఉన్నాడు". *(గీత 3 :16)*

(2) "దేవుడు కొయ్య (బొమ్మ) కాడు. రాతి (విగ్రహం) కాడు. మట్టి (బొమ్మ) కాడు. (మానవ) అనుభూతిలో ప్రత్యక్షమై వున్నాడు. ఆయనకు సంబంధించిన అనుభూతియే ఆయన ఉనికికి సాక్ష్యం". (గరుడపురాణం - ధర్మకాండం -ప్రేత ఖండం - 38 :13)

(3) "మట్టి, రాతి విగ్రహాలు దేవుళ్ల కాలేరు". *(శ్రీమద్ భాగవత్ మహాపురాణం - 11:84:10)*

(4) "ఆదియందు ఆయన ఒక్కడే ఉండెను. మరేమీయునూ లేదు". *(అపర్యోపనిషత్ -1:1)*

(5) "ఆదియందు పరమేశ్వరుడు ఒక్కడే ఉండెను". *(బృహదారణ్యకోపనిషత్ -10-4-1)*

(6) "ఎవరైతే ఈ భూమ్యాకాశాలను సమస్త సృష్టిని సృష్టించాడో... ఆయనే దీనిని అంతమొందించుతాడు. ఆయన ఒక్కడే". *(వేదాంతం -2:1:1)*

(7) "సృష్టికర్త (అల్లాహ్) ఒక్కడే. మరొకడు లేడు.. లేడు... లేనేలేడు..." *( శ్వేతాశ్వతర ఉపనిషత్తు-3:2)*



(8) "ఆయన ఒక్కడే. ఆయనను పోలినవారు మరెవ్వరూ లేరు". *(శ్వేతాశ్వతర ఉపనిషతు-4:19)*

(9) "నా గుణ విశేషణాలను అర్థంచేసుకోలేని మూర్ఖులే నన్ను శరీరధారిగా భావించి అవమానిస్తూ ఉన్నారు". *(గీత 9 :11)*

(10) "ఆయన దివ్యరూప సందర్శనం (మానవమాత్రులకు) సాధ్యమేకాదు." *(గీత 12 :3-4)*

(11) "ప్రతిచోటా నా ఉనికిని అనుభూతి చెందువాడు, ప్రతిదీ నా ద్వారానే ఉనికిలోకి వచ్చిందని భావించేవాడు నన్ను ఎన్నటికీ పోగొట్టుకోలేడు. నేను అతనిచేతిని ఎన్నటికీ విడువను". *(గీత 6 :30)*

(12) "సృష్టిలోని సమస్తం నా ద్వారానే ఉనికిలోకి వచ్చాయి. కాని, నేను వాటియందు నివసించను". (అవి నా సృజనశక్తికి సాక్ష్యాలు) *(గీత 9 :4)*

(13) "ప్రాణులు ఏవీ నాయందు వసించలేవు. నేను నా శక్తితో సమస్త ప్రాణులను ఉనికిలోకి తెచ్చాను. వాటిని పోషించు వాడను నేనే. కాని నేను వాటియందు వసించను". *(గీత 9 :5)*

## పై శ్లోకాల ద్వారా రుజువు అవుతున్నది ఏమిటి?:

ఆధ్యాత్మిక చరిత్రలో గురుపూజ ప్రారంభమై గురువు బ్రహ్మగా (సృష్టికర్తగా) గురువు విష్ణువుగా (పోషకునిగా), గురుదేవుడు పరమేశ్వరునిగా (లయకారునిగా) మారిన దుర్దశ నుండి ధర్మగురువులు సాధారణ మానవుల ఆరాధనకోసం విగ్రహ పూజకు అనుమతి ఇచ్చారు. అదృశ్యుడైన సృష్టికర్తను సాధారణ మానవులు ఆరాధించలేరనీ, వారికి "దృశ్యుడు" అవసరమని భావించడంవల్ల ఈ దుస్థితి మన దేశంలో సంభవించింది. దీని ఫలితంగా ప్రజలు రెండు గ్రూపులుగా విడిపోయారు. "సృష్టి పూజకులు లేక విగ్రహారాధకులు" గా - "కల్మషరహితమైన ఏకదైవోపాసకులు" మరో గ్రూపుగా విడిపోయారు. ఈ చిత్రాన్నే చివరి

దైవగ్రంథం దివ్య ఖుర్ఆన్ ఈవిధంగా పదచిత్రణ చేసింది.

> **"ప్రారంభంలో సర్వమానవులు ఒకే (ధర్మపరమైన) సంఘంగా ఉండేవారు. తరువాత వారు విభిన్న విశ్వాసాలను, ఆచారాలను సృష్టించుకున్నారు. నీ ప్రభువు నుండి ముందుగానే ఒక విషయం నిర్ణయించబడకుండా ఉన్నట్లయితే వారు పరస్పరం విబేధించు కున్నటువంటి విషయాన్ని గురించి తీర్పు ఎప్పుడో చేయబడి ఉండేది".** *(దివ్య ఖుర్ఆన్ – యూనుస్ : 19)*

వేదాలు స్పష్టంగా విగ్రహారాధనను ఆమోదించనప్పటికీ విగ్రహారాధన ఈ దేశంలో యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. దీనికొక కారణం ఏమిటంటే... విశాల ప్రజానీకం వేద అధ్యయనం నుండి దూరం చేయబడటమే. వేదపఠనం, శ్రవణం, అధ్యయనం, ఆచరణ లేని కారణంగా ఈ విపరీత పరిస్థితి ఎదురైంది. వేదం స్పష్టంగా **"స్తేష్ చిత్ర్ సరోస్తమ"** అనగా వినగలిగిన, ప్రాణమున్నదే విగ్రహం అవుతుంది" (రుగ్వేదం –6–5–1) అంటుంది. అసలు శరీరధారి స్వయంగా మానవుడే అయివున్నాడు. దైవసృష్టి అయిన మట్టినుండి (తన రూపంలో) ఒక విగ్రహం సృష్టించి తద్వారా తన మనస్సును దేవునిపై లగ్నం చేయగలనని భావించాడు. ఈ క్రమాన్నే భగవద్గీత ఇలా వివరించింది.

> **"దైవ విధేయత పాటించే వ్యక్తి తన మెడను నిటారుగా ఉంచి తన దృష్టిని తన ముక్కు మొనపై లగ్నం చేయాలి".** *(గీత ,6 :13)*

అదృశ్యుడైన పరమేశ్వరునిపై మనస్సు లగ్నం చేయడానికి, ఏకాగ్రతను సాధించడానికి ఒక దృశ్యం లేక విగ్రహం అవసరమని కొందరు భావించారు. ఈ పొరపాటు అవగాహన, ఆచరణ క్రమంగా దిగజారి అధఃపాతాళానికి చేరింది. అది ఎక్కడ చూచినా విగ్రహారాధన రూపంలో మనముందు నేడు వికటాట్టహాసం చేస్తోంది.



# చివరి దైవగ్రంథం ఖుర్ఆన్ వెలుగులో దైవ భావన - దేవుని గుణ విశేషణాలు

ఇస్లాం కేవలం 1400 సంవత్సరాల క్రితం ఉనికిలోనికి వచ్చిన ధర్మమని సాధారణంగా ప్రజలు భావిస్తున్నారు. కాని, అది పొరపాటు. వాస్తవం ఏమిటంటే మానవజాతి ఉనికిలోకి వచ్చినప్పటి నుండే మానవునికి మార్గదర్శకత్వం కోసం దైవంచే ప్రసాదించబడిన ధర్మమే "ఇస్లాం". ఇస్లాం అంటే "ఏకైక దైవాజ్ఞాబద్ధమైన జీవిత విధానం" అని అర్థం. ఒక్కొక్క ప్రవక్త వచ్చినప్పుడల్లా వారి సముదాయపు ప్రజల భావచైతన్యానికి అనుగుణంగా వారి మార్గదర్శకత్వంలో కొద్దిపాటి మార్పులు – చేర్పులు జరిగేవి తప్ప అసలు పునాది అయిన 'ఏకేశ్వరోపాసన' (తౌహీద్)లో ఏమాత్రం మార్పు ఉండేది కాదు. ఇస్లామీయ తాత్విక పునాది అయిన 'ఏకదైవభావన' (తౌహీద్), 'సందేశ పరంపర' (రిసాలత్), 'తీర్పుదినం' (ఆఖిరత్)లలో ఏమార్పూ లేదు. గత ప్రవక్తలకు ఇవ్వబడిన ఆదేశిక గ్రంథాలను ఆయా జాతి ప్రజలు వాటి అసలు స్వరూపాలలో భద్రం చేయలేక పోయినప్పటికీ ఆ గ్రంథాలలో ఈ 'పునాది సిద్ధాంతం' ఇప్పటికీ కొట్టవచ్చినట్టు కనబడటం దైవమహత్యం తప్ప మరొకటి కాదు. ఆత్మ సాక్షాత్కారం, ప్రకృతి ఆరాధన, విగ్రహారాధన లాంటి నేటి అనేక ఆధ్యాత్మిక రుగ్మతలకు వ్యతిరేకంగా స్వచ్ఛమైన, సరళమైన, శ్రేయస్కరమైన ఏకదైవ ఆరాధన నేటికీ అన్ని ధర్మ గ్రంథాలలో ఏదో ఒక రూపంలో కానవస్తూ ఉండటం విశేషమే మరి.

## ఖుర్ఆన్:

చివరి దైవగ్రంథం 'ఖుర్ఆన్'లో అల్లాహ్ యొక్క గుణ విశేషణాలు లేక పవిత్ర సుందర నామాలు వందకంటే ఎక్కువే ఉన్నాయి.

ఉదాహరణకు "అల్ అలీమ్' సర్వజ్ఞాని, 'అల్‌బసీర్' సర్వమూ చూడగలిగినవాడు, 'అష్షహీద్' ప్రతి ఒక్కరిపై సాక్షి వగైరాలున్నాయి.

**భగవద్గీత:**

ఉపనిషత్తులు, గీతా గ్రంథాల తాత్వికపరమైన భాష వల్ల సాధారణ ప్రజలు అనేక అపోహలకు గురి అవుతూ ఉన్నారు. ఉదాహరణకు ఈ క్రింది శ్లోక అర్థాన్ని గమనించండి.

> **"ప్రతి చోటా నా ఉనికిని అనుభూతి చెందువాడు, ప్రతిదీ నా ద్వారానే ఉనికిలోకి వచ్చిందని భావించేవాడు నన్ను ఎప్పటికీ పోగొట్టుకోడు. నేను అతని చేతిని ఎన్నడూ విడువను".**
>
> *(గీత 6 :30)*

పై శ్లోకానికి వ్యాఖ్యానం లాంటి మరో శ్లోకాన్ని గీతా గ్రంథమే మరోచోట ఇలా తెలుపుతోంది.

> **"సృష్టిలోని సమస్తం నా ద్వారానే ఉనికిలోకి వచ్చాయి. కాని నేను వాటియందు వసించను".** *(గీత 9 :4)*

దీని తర్వాతి శ్లోకం మరో ముఖ్యమైన విషయాన్ని విశదీకరిస్తోంది.

> **"ప్రాణులు ఏవీ నాయందు వసించలేవు. నేను నా శక్తితో సమస్త ప్రాణులను ఉనికిలోకి తెచ్చాను. వాటిని పోషించువాడను నేనే. (కాని) నేను వాటియందు వసించను."** *(గీత 9 :5)*

**ఖుర్‌ఆన్:**

పై విషయాన్నే దివ్య ఖుర్‌ఆన్ హృద్యంగా ఇలా వివరించింది:

> **"మీరు ఎక్కడ ఉన్నా ఆయన మీతో ఉన్నాడు. మీరు ఏ పని చేస్తూ వున్నా, దానిని ఆయన చూస్తూ ఉన్నాడు".**
>
> *(దివ్యఖుర్‌ఆన్ – అల్ హదీద్ :4)*

పై దైవ వాక్యానికి వివరణగా దివ్యఖుర్‌ఆన్‌లో మరోచోట ఇలా విశదీకరించబడింది.

> **"మేము మానవుని కంఠ రక్తనాళముకంటే కూడా అతనికి**



> **చాలా దగ్గరగా ఉన్నాము".** *(దివ్య ఖుర్‌ఆన్ – ఖాఫ్ : 16)*

పై దైవ వాక్యాలకు ముందు సృష్టికర్త యొక్క గుణ విశేషణాలను చివరి దైవ గ్రంథం ఖుర్‌ఆన్ అత్యంత రమణీయంగానూ, ఉన్నతంగానూ తెలియపరిచింది.

> **"మేము మానవుణ్ణి సృజించాము. అతని మనస్సులో మెదిలే ఊహలను (భావాలను) సైతం మేము ఎరుగుదుము".**
>
> *(దివ్య ఖుర్‌ఆన్ – ఖాఫ్ : 16)*

**వివరణ:**

పై వాక్యంలోని భావాన్ని అర్థంచేసుకోవడం ద్వారా ఒక ముస్లిం యొక్క విశ్వాసం (దైవ భావన) మరింత ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. ప్రతి సమయం లోనూ, ప్రతి అవసరంలోనూ కేవలం తనను సృష్టించిన సృష్టికర్తనే శరణువేడుకోవాలని, ఆయననే అర్థించాలని, ఆయననే ఎలుగెత్తి పిలవాలనే పరమ సత్యం బోధపడుతుంది. ప్రతి జీవ, నిర్జీవ పదార్థంలో దైవం వశిస్తున్నాడని భావించేవారు, ఏకాగ్రతకోసం విగ్రహాన్ని ఎంచుకోవడం హేతుబద్ధ జ్ఞానానికి వ్యతిరేకమైనది. నిజమేమంటే సృష్టికర్తయే ఈ సమస్త సృష్టికి ప్రభువు. సృష్టిలోని ప్రతి అణువుకు సంబంధించిన సంపూర్ణ జ్ఞానం ఆయనకే ఉంది. జ్ఞానంతోపాటు ప్రతి అణువుపై ఆయనకు మాత్రమే సంపూర్ణ అధికారమూ ఉంది.

**రుగ్వేదంలో సృష్టి వివరణ:**

> **"ఆయన (అల్లాహ్ – దైవం – పరమేశ్వరుడు) రాత్రిం పగళ్లను నియమబద్ధం చేశాడు. ఆయన రేయింబవళ్లకు యజమాని. ఇంద్రియ జ్ఞానంలేని సమస్తానికి కూడా ఆయనే యజమాని. విధి విధానం ద్వారా మహోన్నతుడైన సృష్టికర్తయే సూర్య చంద్రాదులను నియమించాడు. ఆయన అత్యంత నియమ నిబంధనలతో ఆకాశాన్ని, భూమిని సృజించాడు. వాతావరణాన్ని, రుతువులను, వాయు సంచారాన్ని (జ్ఞానపు) వెలుగును సృజించాడు".** *(ఋగ్వేదం – 10 :190 :2 –3)*

మరోచోట ఈ క్రింది పదబంధాలలో వివరణ తెలుపబడింది.

**"ఈ భౌతిక ప్రపంచం కేవలం ఒక (భ్రమ) కల లాంటిది కాదు".**

*(వేదాంతం - 2 :3 :29)*

మరోచోట...

**"దైవం ప్రథమంగా (సృష్టిని వునికిలోకి తేవాలని) భావించినపుడు ఆయన అభీష్టానుసారం తొట్టతొలి 'బీజాత్మ' (రూహె అవ్వల్‌కా బీజ్) ఉనికిలోకి వచ్చింది. ఆయన ఒక్కడే తన ఇచ్ఛా శక్తితో శూన్యం నుండి సమస్తాన్ని సృష్టించాడు. ఈవిధంగా సృష్టిక్రమం జరిగినది".** *(ఋగ్వేదం -10 :129 :4- 5)*

## సృష్టి గురించి యజుర్వేద వివరణ:

**"నీవే ఆచరించాలి! నీకే దాని ప్రతిఫలం దక్కాలి!".**

*(యజుర్వేదం - 23 :15)*

పై శ్లోకం ద్వారా తెలిసేదేమిటంటే... ఈ లోకం మిథ్య కాదు. ఇక్కడి ఆచరణ మిథ్య కాదు. దానికై దొరికే ప్రతిఫలమూ మిథ్య కాదు. సర్వమూ సత్యమే. (మరో విషయం ఏమిటంటే... ఎవరికైతే ఆచరించి దాని ఫలితం పొందు హక్కు కలదో ఆ జీవికి సృష్టియొక్క నిర్మాణంలోకాని, నిర్వహణలో కాని ఎలాంటి భాగమూ ఉండదు.)

## ఖుర్ఆన్ వివరణ:

**"మేము మిమ్మల్ని వృధాగా పుట్టించామని, మా వైపునకు మీరు ఎన్నడూ మరలిరావడమనేది జరగదని భావించారా?".**

*(దివ్యఖుర్ఆన్ -అల్‌మూమిన్ : 115)*

గమనించవలసిన తాత్విక అంశం ఏమిటంటే. సృష్టిని దేవుని 'అంశ' అని, సృష్టిలో దైవం వసిస్తాడని భావించడం అంటే అర్థం.. మనిషి ఈ భూమిపై చేసిన మంచి, చెడు, కర్మల ప్రతిఫలాన్ని నిరాకరించడమౌతుంది. ఎందుకంటే - తీర్పు దినం తర్వాత నరకంలో బాధించబడే వ్యక్తిలో సైతం దైవం ఉన్నప్పుడు అతనిని నరకంలో



పడవేయడం, శిక్షకు గురిచేయడం సాధ్యమౌతుందా? ఈ కారణంగానే భారతదేశంలో పునర్జన్మ సిద్ధాంతం పుట్టుకొచ్చింది. ఫలితంగా మంచికి బహుమతి, చెడుకు శిక్ష అన్న విశ్వాసం, తాత్విక చింతన మసకబారి అర్థరహితమైపోయింది. జీవాత్మలో సైతం దైవం (పరమాత్మ) వసిస్తూ ఉన్నప్పుడు ఆ జీవాత్మకు శిక్ష లేక బహుమతి నొసంగబడటం అన్న చింతనకు తావే లేకుండా పోతుంది. కాని హిందూ ధర్మ గ్రంథాలలో ఈ భావానికి పూర్తి భిన్నమైన స్వర్గ బహుమతులు, నరక శిక్షల గురించి స్పష్టంగా వివరించబడింది.

## వేద వాంఙ్మయంలో స్వర్గ భావన:

**"పవిత్రత నొసంగేవాని ద్వారా పవిత్రులైనవారు ఎముకలు లేని శరీరధారులై జ్యోతిర్మయమైన మరో ప్రపంచంలో ప్రవేశింపబడతారు. వారి పవిత్ర శరీరాలను నరకాగ్ని ముట్టు కోలేదు. స్వర్గ ప్రపంచంలో వారికొరకు మనోహరమైన పదార్థాలు ఇవ్వబడతాయి".** *(అథర్వణవేదం - 4:34:2)*

**"తేనెతో నిండిన నదులు, వెన్నతో నిండిన కాలువలు, మధుర పానీయాలు, పాలు, పెరుగు మరియు స్వచ్ఛమైన నీటితో (స్వర్గ ప్రపంచం) సమృద్ధమై ఉంటుంది. అందులో నుండి మధుర పదార్థాలు ఉబికి వస్తూవుంటాయి. (ఓ స్వర్గవాసీ!) ఈ సరస్సులు, మధుర పుష్ప సమ్మేళనంతో కూడిన జలాశయాలు నీచెంతకు చేరుతాయి."** *(అథర్వణవేదం - 4 : 34 : 6)*

## వేద వాంఙ్మయంలో నరక భావన:

**"దుష్టులు (పాపులు- అనగా సృష్టికర్త ఆజ్ఞలను తృణీకరించిన వారు - అను) దైవానికి విధేయులు కారు. వారికోసం ఈ అనంతమైన అగాధం (నరకలోకం) ఉనికిలోకి వచ్చింది".**

*(ఋగ్వేదం - 4 :5:4)*

**"అక్కడ (నరకలోకంలో) పాపియొక్క శరీరం భగభగ మండే**

**మంటల మధ్య విసిరివేయబడుతుంది. అతని శరీరం నుండి ముక్కలుముక్కలుగా కోయబడిన మాంసాన్ని అతనికే ఆహారంగా ఇవ్వబడుతుంది... ... ... పాములు, తేళ్ల లాంటి విష జంతువులు నిరంతరము అతనిని కాటువేస్తూనే ఉంటాయి. నరకలోక పర్వత శిఖరాల నుండి అతను క్రిందికి (అగాధలలోకి) త్రోయబడతాడు. సమస్త శిక్షలు 'రౌర' నామ నరకంలో స్త్రీలైనా, పురుషులైనా వారు తమ ప్రాపంచిక జీవితంలో చేసిన దుష్ట కార్యాలకు ప్రతిఫలం అనుభవించే తీరుతారు".** *(ఋగ్వేదం -10 :129 :6)*

బృహదారణ్యకోపనిషత్తులో ప్రశ్నోత్తరాల రూపంలో దైవగుణ విశేషణాల ప్రస్తావన ఉంది. అందులో 'లేదు', 'కాదు' అన్న సమాధానాలు ఇవ్వబడ్డాయి. ఉదాహరణకు ...

"దైవం గోచరుడా? (కనబడుతాడా?) ...... .... ........ కాదు".
"ఆయన అపేక్షాపరుడా? ..... .... ..... లేదు."
"ఆయన ఆజానుబాహువా? (శరీరధారియా?) ... ....... కాదు."
"ఆయన సూక్ష్మశరీరియా? .... ......... కాదు."

ఈవిధంగా మనిషి దేవుని గుణ విశేషాలను ఊహించడానికి వీలైన అన్ని అంశాలను లేదు, కాదు అంటూ ఖండించడం ద్వారా దేవుని యొక్క ఊహించ వీలుకాని మహోన్నత తత్వం వివరించబడింది.

సృష్టికర్త ఉపనిషత్తులలో 'నిర్గుణుడు' అనగా 'మానవ మేథస్సు యొక్క ఊహకు అందే ప్రతి గుణ విశేషాలకు అతీతుడు' అని పిలువబడ్డాడు. కనుక ఆ సర్వేశ్వరుని అస్తిత్వ విషయాలను, విశేషాలను మన పరిమిత మేథస్సు ఊహించ వీలే లేదు. మరి ఆయన ఉనికిని ఎలా ఊహించాలి?

ఎప్పుడూ ఏనుగును చూడని ఒక వ్యక్తిని ఏనుగును గురించి ఎలా వివరించాలి? ఏనుగు కాళ్లు స్తంభాల్లా ఉంటాయి అని అంటాము. నిజానికి ఏనుగు కాలికి, స్థంభానికి సంబంధమే లేదు. ఒక వ్యక్తి తనకు



ఏమాత్రం తెలియని ఒక విషయాన్ని వివరించేటప్పుడు తన అనుభవంలో ఉన్న వస్తువుల నుండి, తాను వాడుతున్న భాషయొక్క పరిమితి – పరిధి నుండే వివరిస్తాడు. సృష్టికర్త గుణ విశేషణాల వివరణ కూడా అటువంటిదే. తాను వాడే పదాలు, వాటియొక్క అర్థాన్ని తన అనుభవం నుండే వివరించక తప్పని పరిస్థితులో మనిషి ఉన్నాడు. దేవుని యొక్క ఏదైనా ఒక విశేషాన్ని వివరించేటప్పుడు ఈ పద్ధతినే మనిషి అనుసరిస్తాడు. దైవం యొక్క 'చేతల' ప్రస్తావన వచ్చినప్పుడు తన అనుభవంలో చేతలన్నీ 'చేతుల' ద్వారానే జరుగుతాయి. కనుక దేవునికి (సృష్టికర్తకు) కూడా చేతులు ఉన్నాయని మనిషి చెబుతాడు. నిజానికి సృష్టికర్తకు 'చేతుల' అవసరమే లేదు. ఇదేవిధంగా 'చూపు' అనబడే భావన 'కళ్ల'తో ముడిపడివుంది. కనుక సృష్టికర్తకు కూడా 'కళ్ల'ను మనిషి అంటకడతాడు. నిజానికి ఆ సర్వ జ్ఞానికి 'కళ్ల' అవసరమే లేదు.

ఈ ఒక్క విషయం అర్థమైతే చాలు. మత గ్రంథాలలోని అనేక పేచీల ముడులు, పదబంధాల అర్థాలు విడివడిపోతాయి. ఆ పదబంధాల పునాదులపై నిర్మించబడిన అహేతుక దైవభావన పేలపిండిలా తేలి పోతుంది. ఈ విషయాన్నే చివరి దైవగ్రంథం దివ్య ఖుర్ఆన్ అత్యంత మధురంగా ఇలా వివరించింది.

**"ప్రాక్ పశ్చిమాలన్నీ అల్లాహ్‌వే. మీరు మీ ముఖాన్ని ఏ దిక్కుకు తిప్పినా అక్కడ మీకు అల్లాహ్ సమ్ముఖం లభిస్తుంది. అల్లాహ్ అంతటా వ్యాపించివున్నాడు. ఆయన సమస్తమూ తెలిసినవాడు".**

*(దివ్య ఖుర్ఆన్ బఖరా :115)*

## వేద వచనం:

**"ఆయన – ఎవరి చూపు సర్వ వ్యాపితమో, ఎవరి సమ్ముఖం అన్ని వైపులా ఉన్నదో, ఎవరి కరచరణాలు అన్ని దిక్కులా వ్యాపించివున్నవో ఆయన ఒక్కడే. ఆయన భూమ్యాకాశాలను సృజించాడు. మరి దానిని తన స్వహస్తాలతో అలంకరించాడు".**

*(ఋగ్వేదం -10 :81 : 3)*

ఈ సందర్భంగా ఉపనిషత్తులలోని ప్రధాన శ్లోకాల గురించి తెలుసుకోవడం అత్యంత అవసరం. ఈ శ్లోకాలు వేదాల యొక్క వ్యాఖ్యానాలుగా భావించబడుతున్నాయి. ఈ శ్లోకాలను గమనించక పోవడం వల్లనూ, గమనించినా సరిగా అర్థం చేసుకోకపోవడం వల్లనూ, మన దేశంలో అనేక ఆధ్యాత్మిక అనర్థాలు జరిగాయి, జరుగుతున్నాయి... భవిష్యత్తులో జరుగుతాయి కూడాను. ఆ శ్లోకాలు ఇలా ఉన్నాయి.

## మొదటి శ్లోకం:(వేదాంత బ్రహ్మ సూత్రం)

" ఏకం బ్రహ్మం, ద్వితీయం నాస్తి"

అనగా :"సృష్టికర్త (బ్రహ్మ) ఒక్కడే. మరొకడు లేడు". పై శ్లోకానికి వికట మనస్కులు మరోవిధంగా కూడా అర్థం చెప్పవచ్చు. 'సృష్టికర్త తప్పమరేదీ లేదు'. అని పెడార్థం చెప్పవచ్చు. కాని, పై శ్లోకానికి స్పష్టమైన అర్థం ఏమంటే... 'సమస్త సృష్టిని సృష్టించిన సృష్టికర్త ఒక్కడే. ఈ సృష్టించే పనిలోగాని ఆయన అధికారంలోగాని సృష్టికర్తకు తోడు, సహాయకుడు లేక మరో సృష్టికర్తాలేడు' అనేదే. ఉదాహరణకు 'మాఊరిలో ఒక డాక్టరు ఉన్నాడు' అని చెబితే అర్థం ఆ ఊరిలో కేవలం డాక్టరు తప్ప మరెవరూ లేరని అర్థం కాదు. అదేవిధంగా పై శ్లోకానికి స్పష్టమైన అర్థం సృష్టికర్త ఒక్కడే. మరొక సృష్టికర్త లేడు అని అర్థమౌతుంది.

## రెండవ శ్లోకం:

" ఏకం యవం అద్వితీయం"(చాంధోగ్య ఉపనిష్యత్–6:2:1)

అనగా : 'ఆయన ఒక్కడు ఆయనను పోలినవారు ఎవరూ లేరు" (అద్వితీయం). పై శ్లోకానికి మరో 'అష్టావక్ర' అర్థమూ చెప్పవచ్చు. అదేమంటే 'ఆయన తప్ప మరేదీ ఉనికిలో లేదు'. (మిధ్యావాదం)

పై శ్లోకానికి స్పష్టమైన అర్థం ఈ సమస్త విశ్వాన్ని సృష్టించిన మహోన్నత ఇంజనీరు లాంటి మరో ఇంజనీరు లేడు అనియే.



## ప్రవక్త ప్రవచనం:

ప్రవక్త (స) గారి ఒక ఉల్లేఖనం (హదీసు) సృష్టికర్త అయిన అల్లాహ్ యొక్క ఉనికి, ఆయన విశ్వ వ్యాపిత తత్వం గురించి అద్భుతంగా వివరించింది. దాని భావం ఇలా ఉంది.

**"సృష్టికర్త అయిన అల్లాహ్ (తనచే సృష్టించబడిన) సృష్టిరాశు లందు వశించనలవికాడు. కాని, విశ్వాసియొక్క హృదయంలో నివసించ వీలవుతుంది".** (ప్రవక్త ప్రవచనం)

'భగవద్గీత' యందు పై విశ్వాస స్థితి కలిగినవారినే 'యోగి'గా పేర్కొనడం జరగింది. అందులో **"ఆయన ఈ భౌతిక సృష్టియందు లేడు. కాని యోగి హృదయంలో ఉన్నాడు"** అని వివరించడం జరిగింది. మనిషియొక్క పరిమితమైన మేథస్సు సృష్టికర్త యొక్క అపరిమిత తత్వాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం, వివరించడం వీలుకాదు. కాని, మీరు దానిని ఊహించవచ్చు, అనుభూతి చెందవచ్చు. భాషాపరిమితివల్ల పద ప్రయోగాలలో ఈ అనుభూతి వివరించడం సాధ్యం కాదు.

## దివ్య ఖుర్ఆన్ మనోహర వివరణ:

**"ఆయన ప్రతి వస్తువును పుట్టించాడు. ఆయనకు ప్రతి వస్తువు గురించి తెలుసు. ఆయనే అల్లాహ్. మీ ప్రభువు. ఆయన తప్ప మరొక దేవుడు లేడు. ఆయన సర్వానికీ సృష్టికర్త. కనుక మీరు ఆయననే ఆరాధించండి. ఆయన ప్రతిదానికీ సంరక్షకుడు. చూపులు ఆయనను అందుకోలేవు. ఆయన చూపులను అందుకుంటాడు. ఆయన 'సూక్ష్మద్రష్ట' సర్వజ్ఞాని. చూడండి! మీవద్దకు మీ ప్రభువు నుండి వివేచనా కాంతులు వచ్చేశాయి. కనుక ఇక దృష్టిని వినియోగించుకునే వ్యక్తి తనకు తానే మేలుచేసుకుంటాడు. మరి గ్రుడ్డిగా వ్యవహరించే వ్యక్తి తానే నష్టపోతాడు".** *(దివ్య ఖుర్ఆన్ – అన్ ఆమ్ : 101 – 104)*

మరోచోట

**"నా దాసులు నన్నుగురించి నిన్ను అడిగితే... వారికి అత్యంత**

**సమీపంగా ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను. సమాధానం పలుకుతాను అని ఓ ప్రవక్తా! నీవు వారికి తెలుపు".** *(దివ్య ఖుర్ఆన్ - బఖర : 186)*

మరోచోట

**"అల్లాహ్‌కు పోలికలను కల్పించకండి. అల్లాహ్ యెరుగును. మీరు ఎరుగరు".** *(దివ్య ఖుర్ఆన్ - అన్ నహ్ల్ : 74)*

మరింకో చోట

**"సుందరమైన నామాలకు అల్లాహ్‌యే అర్హుడు. ఆయనను మంచి పేర్లతోనే వేడుకోండి".** *(దివ్య ఖుర్ఆన్ -అల్ అరాఫ్ : 180)*

**వివరణ :**

మనిషిని అల్లాహ్ (దేవుడు) ఈ భువిపై తన ప్రతినిధిగా నియమించాడు. సృష్టిరాశిలో మానవుడే ఉన్నతమైన సృష్టి. ఈ సృష్టి అందులోని సమస్తం మనిషి కోసమే సృష్టించబడ్డాయి. తనకోసం సృష్టించబడ్డ సృష్టిరాశుల ముందు తలవంచడం, వాటికి విధేయత చూపడం మానవుని హోదాకు తగని విషయం. తన తల వంగడం, విధేయత చూపడం కేవలం తనను సృష్టించిన ఆ మహాశక్తి ముందే జరగాలి. దేవునిపై విశ్వాసం ఉంచిన ప్రతి వ్యక్తి తన గ్రంథాలలోని సత్య విషయాలను స్వీకరించాలి. గురువులు, మత పెద్దలు కల్పించిన ప్రక్షిప్తాలను, వక్రమార్గాలను త్యజించాలి. అప్పుడు ఆ మనిషికి చివరి దైవగ్రంథం ఖుర్ఆన్ యొక్క రుజుమార్గం కానవస్తుంది. తనను సృష్టించిన సృష్టికర్త ముందు తప్ప మరెవరి ముందూ తాను తలవంచకూడదని, విధేయత పాటించకూడదని, ఆజ్ఞాపాలన చేయకూడదని మనిషి తెలుసుకుంటాడు. ఈ విషయం బోధపడిన వెంటనే సంకల్పితంగానూ - అసంకల్పితం గానూ, మనిషి నోటివెంట **"అల్లాహ్ తప్ప మరో దైవం లేదు ముహమ్మద్ (స) ఆయన సందేశహరుడు"** (లా ఇలాహ ఇల్లల్లాహ్ - ముహమ్మదుర్ రసూలుల్లాహ్) అన్న మహత్తర సత్యవచనం గంభీరంగా వెలువడి తీరుతుంది.

*8 సమాప్తం 8*